



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 233, పేజీలు - 08

శనివారం, జనవరి 4, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati




## ఊపందుకోనున్న ఆర్ఆర్ఆర్

### - ఆర్ఆర్ఆర్ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- నాగపూర్-విజయవాడ కారిడార్ కోసం భూసేకరణ ప్రక్రియ చేపట్టాలన్న సీఎం
- అటవీ శాఖ పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలన్న సీఎం
- అటవీ శాఖ, ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో ఆర్ఆర్ఆర్, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవే ప్రాజెక్టులపై సమీక్ష జరిపిన సీఎం రీజినల్ రింగ్ రోడ్డుపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. నాగపూర్-విజయవాడ కారిడార్‌కు సంబంధించి రాష్ట్రంలో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ ప్రక్రియను

2లో..

## నాకు అద్దాల మెడ లేదు

- నాకోసం ఇల్లు కట్టుకోలేదనే విషయం దేశానికి తెలుసు
- గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లు కట్టామన్న మోదీ
- పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టుకుందన్న ప్రధాని
- బీజేపీలోనే అసలైన విపత్తు ఉందన్న కేజ్రీవాల్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** మోదీ తన కోసం ఇల్లు కట్టుకోలేదన్న విషయం దేశం మొత్తానికి తెలుసని, కానీ గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లు నిర్మించి వారి కలలను సాకారం చేశామని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మించిన పలు నివాస సముదాయాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని కానీ తానేమీ అద్దాల మేడలో ఉండటం లేదన్నారు. ఢిల్లీ ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ ప్రభుత్వం లిక్కర్, స్కూల్, పొల్యూషన్ స్కాంలకు పాల్పడిందని విమర్శించారు. బహిరంగంగానే అవినీతికి పాల్పడుతున్నారన్నారు. గత పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టుముట్టిందని

2లో..

## పోర్టులు, ఎయిర్ పోర్టులతో అభివృద్ధి

### - 7 కొత్త ఎయిర్ పోర్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో కొత్తగా 7 ఎయిర్ పోర్టులు రానున్నాయి వీటిపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం ఆ ప్రాజెక్టులను గ్రౌండ్ చేసే పనులు మొదలు పెట్టింది. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. విశాఖ, తిరుపతి, కడప, రాజమండ్రి, గన్నవరం ఎయిర్ పోర్టులను ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది. కర్నూల్ ఎయిర్ పోర్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుండగా, పుట్టపర్తి ప్రైవేటు ఎయిర్ స్ట్రిప్ గా ఉంది. వీటికి తోడు భోగాపురం ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్ట్ సిద్ధం అవుతోంది. అయితే పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టులను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎయిర్ పోర్టుల విస్తరణ, నిర్మాణంతో పాటు, కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో సమీక్ష చేశారు. ఈ సమీక్షకు కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటు ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రభుత్వం కొత్తగా కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జున సాగర్, తుని-అన్నవరం, ఒంగోలులో కొత్తగా ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేయనుంది. కుప్పం ఎయిర్ పోర్ట్ కోసం ఫీజిబులిటీ రిపోర్ట్ సిద్ధం చేశారు. రెండు దశల్లో ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం జరగనుంది. మొదటి దశలో 683 ఎకరాలు, 2వ దశలో 567 ఎకరాలు కలిపి మొత్తం 1,250 ఎకరాలు ఇప్పటికే గుర్తించారు. అయితే దీనికి సమీపంలో ఐఎఫ్, హెచ్ఎఎల్, బెంగుళూరు ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టులు ఉన్న కారణంగా

2లో..

## నేను చెప్పినవి అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటా

- బీసీలకు రిజర్వేషన్ల అమలు విషయంలో కాంగ్రెస్, బీజేపీలు నిర్లక్ష్యం వహించాయని ఆరోపణ
- రెండు జాతీయ పార్టీలు బీసీలకు తీరని అన్యాయం చేశాయన్న కవిత
- బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛిన్నమవుతుందని రాజీవ్ గాంధీ అన్నారని ఆరోపణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. అధికార ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు ప్రత్యారోపణలు, సవాళ్లు ప్రతిసవాళ్లు జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఛాలెంజ్ విసిరారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అడుగడుగునా బీసీలకు అన్యాయం చేశాయని ఆరోపించిన కవిత ఈ రెండు జాతీయ పార్టీలు బీసీలకు చేసిన ద్రోహంపై తాను చెప్పిన విషయాల్లో ఏ ఒక్కటి అవాస్తవం అని తేల్చినా శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని కవిత ఛాలెంజ్ చేశారు. దేశంలో బీసీలకు ఎవరైనా న్యాయం చేశారంటే అది కేవలం ప్రాంతీయ పార్టీలు మాత్రమేనని కవిత స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో నిర్వహించిన

2లో..

## రాష్ట్రంలో పేదరికం పూర్తిగా పోవాలి

### - విజన్ - 2047 స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు



**విజయవాడ (ప్రశ్న న్యూస్)** ఉమ్మడి రాష్ట్రంలో విజన్ - 2020 అని ప్రకటిస్తే చాలా మంది తప్పుబట్టారని కానీ, ఆ విజన్ ఫలితాలు నేడు అందరికీ కనిపిస్తున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడ పటమటలోని దత్త పీఠాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సీఎంకు గణపతి సచ్చిదానంద స్వామి ఘన స్వాగతం పలికారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాష్ట్రంలోని 42 ప్రాంతాల్లో చేపట్టబోయే దత్త క్షేత్రనాథ్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు అనంతరం మాట్లాడారు. సమాజహితం

2లో..

## భాగ్యనగరంలో నుమాయిష్ సందడి

### - అందుబాటులోకి 2,400 స్టాల్స్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భాగ్యనగరంలో నుమాయిష్ (అఖిల భారత వస్తు పారిశ్రామిక ప్రదర్శనశాల) సందడి మొదలైంది. ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుండగా 84వ నుమాయిష్‌ను నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. నుమాయిష్ ద్వారా వచ్చే ఆదాయంతో ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యా సంస్థలు నిర్వహించడం అభినందనీయమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఒక్క విద్యా సంస్థ నడపాలంటేనే ఎంతో ఇబ్బందిగా ఉంటుందని అలాంటిది 20 కళాశాలలు నిర్వహించడం గొప్ప విషయమని చెప్పారు. ఈ ఎగ్జిబిషన్ లో దాదాపు 2,400కు పైగా స్టాల్స్ ఒకే దగ్గర ఉండనున్నాయి. 1938లో నిజాం కాలం నుంచి మొదలైన నుమాయిష్‌కు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం నలుమూలల నుంచి సందర్శకులు వస్తారు. అటు,

2లో..

## నీటి కష్టాలకు చెక్

### - 2050 వరకు సూపర్ ఫ్యూచర్ ప్లాన్

- 2050 నాటికి నగర అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచన
- గోదావరి ఫేజ్-2 ప్రాజెక్టుపై అధికారులతో చర్చించిన సీఎం
- మంజీరా పైప్ లైన్‌కు అదనంగా ప్రత్యామ్నాయ పైప్ లైన్ నిర్మించాలని సూచన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ వాసులను ఇబ్బందిపెట్టే ప్రధాన సమస్యల్లో ట్రాఫిక్‌తో పాటు నీటి సమస్య కూడా ఒకటి. అయితే నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా నేపథ్యంలో నీటి అవసరాలు కూడా పెరిగిపోతున్నాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లోని ప్రజలు ట్యాంకర్ల మీద ఆధారపడుతున్నారు. ఈ క్రమంలో నీటి సమస్యపై దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో పెరుగుతున్న జనాభా నేపథ్యంలో రాబోయే 25 ఏళ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకుని గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని జలమండలి అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ నగర ప్రజలకు సమర్థవంతంగా మంచినీటి సరఫరా చేసే ప్రణాళికలు ఉండాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హైదరాబాద్ జలమండలి బోర్డు సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోర్డు సమావేశం కావడం ఇదే తొలిసారి కావటం విశేషం. సమావేశంలో సిటీ విస్తరణను దృష్టిలో పెట్టుకొని 2050 నాటి అవసరాలకు సరిపడేలా ఫ్యూచర్ ప్లాన్ ఉండాలని అధికారులకు రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

2లో..

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

### - ఆరో తేదీన హాజరు కావాల్సిందే



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో సంచలనంగా మారిన ఫార్ములా ఈ రేసు కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ1గా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఈనెల 6వ తేదీన ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని శుక్రవారం (జనవరి 03న) జారీ చేసిన నోటీసుల్లో ఏసీబీ పేర్కొంది. కేటీఆర్‌తో పాటు ఈ కేసులో ఏ2, ఏ3గా ఉన్న అధికారులు బీఎల్ఎన్ రెడ్డి, అర్వింద్ కుమార్‌కు కూడా ఏసీబీ నోటీసులు జారీ చేసింది. కేటీఆర్ విచారణ అనంతరం ఇద్దరు అధికారులను

2లో..

## అల్లు అర్జున్‌కు ఊరట

### - రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన నాంపల్లి కోర్టు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన సంధ్య థియేటర్ ఘటనలో హీరో అల్లు అర్జున్‌కు భారీ ఊరట లభించింది. డిసెంబర్ 04వ తేదీన పుష్ప-2 ప్రీమియర్ సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మరణించగా ఆమె కుమారుడు శ్రీతేజ్ కోమాలోకి వెళ్లిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీసులు పలు సెక్షన్ల కింద అటు సంధ్య థియేటర్ యాజమాన్యంతో పాటు ఇటు

2లో..

## విస్తరిస్తున్న చైనా కొత్త వైరస్

- జపాన్, హాంకాంగ్‌లలో గుర్తింపు, ఆసియా దేశాల్లో గుబులు
- హెచ్ఎంపీవీ వైరస్ కథనాలను కొట్టిపారేసిన చైనా



**బీజింగ్/ న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** చైనాలో ఇప్పుడు వెలుగుచూసిన కొత్త వైరస్ మరోసారి ప్రపంచం మొత్తాన్ని తీవ్రంగా భయాందోళనకు గురిచేస్తోంది. సరిగ్గా ఐదేళ్ల క్రితం కొవిడ్ వైరస్ వ్యాప్తి చెందినట్లుగానే ఇప్పుడు హెచ్ఎంపీవీ వైరస్ (హ్యూమన్ మెటాప్‌న్యూమో వైరస్) చైనాలో రోజురోజుకూ చాపకింద నీరులాగా విస్తరిస్తోంది.

2లో..

# నాకు అద్దాల మెడ లేదు

ఆమ్ ఆద్మీ పార్టీని ఉద్దేశించి అన్నారు. ఇప్పుడు ప్రజలు ఆ విపత్తుకు వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధమయ్యారని వ్యాఖ్యానించారు.

**- బీజేపీలోనే అసలైన విపత్తు: కేజ్రీవాల్**

అసలైన విపత్తు బీజేపీలోనే ఉందంటూ ప్రధాని మోదీకి మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీలో విపత్తు లేదని, బీజేపీలోనే ఉందన్నారు. అసలు బీజేపీకి ఢిల్లీలో సీఎం అభ్యర్థి లేరని, ఆ పార్టీకి ఎలాంటి విజన్ లేదని, ఢిల్లీ ఎన్నికలకు సంబంధించి ఆ పార్టీకి అసలు అజెండానే లేదని కేజ్రీవాల్ మూడు పాయింట్లతో విమర్శలు గుప్పించారు. వేల కోట్లతో భవనం నిర్మించుకున్న వ్యక్తి వేల కోట్లతో విమానంలో తిరిగే వ్యక్తి లక్షల విలువ చేసే సూట్ ధరించే వ్యక్తి నుంచి అద్దాల మేడ ప్రస్తావన రావడం విడ్డూరంగా ఉందన్నారు.

# పోర్టులు, ఎయిర్ పోర్టులతో అభివృద్ధి

ఎయిర్ స్పేస్ అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. ఈ కారణంగా దీనికి సంబంధిత వర్గాల నుంచి ఎన్‌వోసి తీసుకోవాల్సి ఉంది. శ్రీకాకుళం ఎయిర్ పోర్టు విషయానికి వస్తే ఫీజిబులిటీ సర్వే పూర్తి అయ్యింది. రెండు ఫేజుల్లో 1,383 ఎకరాల్లో దీన్ని నిర్మించనున్నారు. ఇప్పటికే భూ సేకరణ ప్రారంభం అయ్యింది. ఫేజ్ 1లో 680, ఫేజ్ 2లో 536 ఎకరాల్లో దీన్ని చేపట్టనున్నారు. దగదర్తి ఎయిర్ పోర్టు నిర్మాణం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నిర్ణయించారు. 1379 ఎకరాల్లో నిర్మించాలని నాడు నిర్ణయించగా, అందులో 635 ఎకరాల భూసేకరణ టీడీపీ ప్రభుత్వమే పూర్తి చేసింది. మరో 745 ఎకరాలు సేకరణ చేయాల్సి ఉంది. ఈ ఎయిర్ పోర్టుకు అన్ని అనుమతులు ఉన్నాయి. ఈ ప్రాంతంలో బిపిసిఎల్ రిఫైనరీ వస్తోంది. వీటికి తోడు ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుంటే ఇది కార్గోకు, ఇండస్ట్రీకి ఉపయోగపడేలా మంచి ఎయిర్ పోర్టు అవుతుంది. అదే విధంగా శ్రీ సిటీ సెజ్ లో ఎయిర్ స్ట్రిప్ తెచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు సిఎం చంద్రబాబు సూచించారు. ఒంగోలు ఎయిర్ పోర్ట్ కోసం 657 ఎకరాలు గుర్తించారు. దీనిపై ఫీజిబులిటీ స్టడీ చేయాల్సి ఉంది. పల్నాడు జిల్లా పరిధిలో నాగార్జున సాగర్ వద్ద 1670 ఎకరాల్లో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయనున్నారు. దీనిలో 500 ఎకరాలు సేకరించాల్సి ఉంది. దీనికి ఫారెస్ట్ క్లియరెన్స్ కావాలి. తాడేపల్లిగూడెం ఎయిర్ పోర్టు 1123 ఎకరాల్లో చేపట్టాలని నిర్ణయించారు. అయితే దీని సమీపంలో అటు రాజమండ్రి, ఇటు గన్నవరం ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దీంతో ఇక్కడ ఎయిర్ పోర్టు ఫీజిబులిటీని పరిశీస్తున్నారు. ఇకపోతే తుని-అన్నవరం మధ్య 757 ఎకరాల్లో ఎయిర్ పోర్టు తేలవాలని ప్రతిపాదించారు. అయితే ఈ ప్రాంతంలో రైల్వే లైన్, హైవే, వాటర్ బాడీ ఉందని అధికారులు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో కొత్త పరిశ్రమలు వస్తున్నాయని, నక్కపల్లిలో స్టీల్ ప్లాంట్, సిటీలు వస్తున్నాయని ఆ ప్రాంతంలో ఎయిర్ పోర్టు అవసరం ఉందని సిఎం అన్నారు. అనకాపల్లి, కాకినాడ, విశాఖలకు దగ్గరలో ఈ ఎయిర్ పోర్టు వచ్చేలా చూడాలని సిఎం అన్నారు. అదే విధంగా తాడిపత్రి ప్రాంతంలో ఒక ఎయిర్ పోర్టుకు అవకాశం ఉందని దాన్ని కూడా పరిశీలించాలని సిఎం చంద్రబాబు సూచించారు. అనంతరం గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. టెర్మినల్ పనుల్లో నూతన డిజైన్లను అధికారులు సిఎం వద్ద ప్రదర్శించారు. కూచిపూడి నృత్యం, అమరావతి స్థూపాలు థీమ్ గా ఎయిర్ పోర్టు డిజైన్లు సిద్ధం చేశారు. ఈ పనులను 6 నెలల్లో పూర్తి చేసి జూన్ నాటికి అందుబాటులోకి తేవాలని సిఎం సూచించారు. అదేవిధంగా భోగాపురం ఎయిర్ పోర్టు పనుల పురోగతిని కూడా అధికారులు వివరించారు. రాష్ట్రంలో ఎయిర్ పోర్టులతో పాటు ఏవియేషన్ యూనివర్సిటీ, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ఎయిర్ పోర్టుల్లో ప్రైవేటు ఫ్లైట్స్ పార్కింగ్ అవసరాలు పెరుగుతాయని, వాటిని కూడా దృష్టిలో పెట్టుకుని నిర్మాణాలు చేపట్టాలని సిఎం సూచించారు.

# నేను చెప్పినవి అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటా

బీసీ మహాసభలో పాల్గొన్న కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే జనాభా గణనలో కులగణన చేయాలని బీజేపీని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు పోతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేసిన కవిత కర్ణాటక, బిహార్, మహారాష్ట్ర ఫెయిల్యూర్ స్టోరీ తెలియకుండానే హామీ ఇచ్చారా అని ప్రశ్నించారు. బీసీల లెక్కలపై ఒక కమిషన్ వేస్తే మరో కమిషన్ రిపోర్టు ఇస్తుందని ఇది న్యాయస్థానాల్లో నిలుస్తుందా అని అడిగారు. ఈ కుట్రపై కాంగ్రెస్ జవాబు చెప్పాల్సిందేనని కవిత డిమాండ్ చేశారు. జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన కమిషన్ రిపోర్టును ఆయనే తిరస్కరించడమనేది బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహం కాదా అని కవిత ప్రశ్నించారు. 1955లో నెహ్రూ ఆ నివేదికను తిరస్కరిస్తే ఆ తర్వాత 25 ఏళ్లు ఎవరూ బీసీల గురించి పట్టించుకోలేదని గుర్తు చేశారు. పదేళ్లు బీసీలు గుర్తుకురాలేదా అని తమను ప్రశ్నించేవారికి కాంగ్రెస్ చరిత్ర అంతా చెప్తామన్నారు. నెహ్రూ, ఇందిరమ్మ రాజ్యంలో బీసీలకు పూర్తిగా అన్యాయం చేశారని మండిపడ్డారు. సోనియమ్మ రాజ్యంలో 2011లో రూ. 4500 కోట్లు వెచ్చించి కులగణన చేసి ఇప్పటివరకు ఆ నివేదిక బయటపెట్టలేదని దుయ్యబట్టారు. బీజేపీ కూడా ఆ రిపోర్టును బయటపెట్టకపోగా కులగణనకు వ్యతిరేకం అని బహిరంగంగానే చెబుతుందని కవిత నిప్పులు చెరిగారు. మరోవైపు సావిత్రిబాయి ఫూలే జన్మదినం దేశంలో ఉన్న మహిళలందరికీ పండగ రోజు కవిత చెప్పుకొచ్చారు. ప్రస్తుత సమాజంలో మహిళలంతా చదువుకుంటున్నారంటే అది ఆమె కృషేనని కొనియాడారు. చాలామంది దేశంలో కులం లేదని చెబుతున్నారని కానీ కులం ఉంది నిజం కాబట్టే రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీలకు కులాలకు రక్షణ కల్పించారని చెప్పుకొచ్చారు. అయితే బీసీలకు రాజ్యాంగంలో రక్షణ దొరికి ఉంటే ప్రస్తుతం దేశం అభివృద్ధిలో అమెరికాను దాటేదని కవిత అభిప్రాయపడ్డారు.

# భాగ్యనగరంలో నుమాయిష్ సందడి

సందర్శకుల సౌకర్యార్థం ఎగ్జిబిషన్ సొసైటీ అన్నీ ఏర్పాట్లు చేసింది. గాంధీభవన్, అజంతా, గోషామహల్ గేట్లను అందుబాటులో ఉంచింది. సీసీ కెమెరాలు, భద్రతా బలగాలతో పాటు సందర్శకులు మైదానంలో తిరిగేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. జమ్మూకశ్మీర్ డ్రై ఫ్రూట్స్, హ్యాండ్ క్రాఫ్ట్స్, యూపీ, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ నుంచి హస్తకళ వస్తువులు ప్రదర్శనలో ఉంటాయి. దేశంలోని అత్యుత్తమ బ్రాండ్ల ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు అన్ని రకాల స్టాల్స్ అందుబాటులో ఉంటాయి. ఫిబ్రవరి 15 వరకూ 46 రోజుల పాటు ఈ ప్రదర్శన ఉండనుంది. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఏర్పాటైన నుమాయిష్‌లో ప్రముఖ పారిశ్రామిక సంస్థలు స్టాళ్ల ఏర్పాటుకు ఆసక్తి చూపుతాయి. పిల్లలు, పెద్దలను అలరించేందుకు ఎగ్జిబిషన్‌లో టాయ్ ట్రైన్స్, గేమ్స్, మ్యాజిక్ షోలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈసారి ఎగ్జిబిషన్ అంతా చుట్టి వచ్చేందుకు డబుల్ డెక్కర్ బస్సు అందుబాటులోకి తెచ్చారు. ఈ ప్రదర్శనలో రూ.10 నుంచి రూ.లక్షల విలువైన వస్తువులు లభిస్తాయి.

# అల్లు అర్జున్‌కు ఊరట

అల్లు అర్జున్‌పై కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో అల్లు అర్జున్‌ను ఏ11గా పేర్కొన్న పోలీసులు అరెస్టు చేసి చంచల్ గూడా జైలుకు తరలించారు. కాగా ఇదే ఘటనపై హైకోర్టును ఆశ్రయించగా మొదట మధ్యంతర బెయిల్ మంజూరు చేయగా ఆయన జైలు నుంచి విడుదలైన విషయం తెలిసిందే. కాగా మధ్యంతర బెయిల్ గడువు ముగిస్తే పోలీసులు మళ్లీ అరెస్ట్ చేసే అవకాశం ఉండటంతో అల్లు అర్జున్ రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం (జనవరి 03న) విచారణ జరిపిన న్యాయస్థానం అల్లు అర్జున్‌కు షరతులతో కూడిన రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది.

కాగా రూ.50 వేలతో పాటు రెండు పూచీకత్తులతో కూడిన బెయిల్‌ను నాంపల్లి కోర్టు మంజూరు చేసింది. మరోవైపు ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీసులు ముందు హాజరుకావాలని ఆదేశించింది. డిసెంబర్ 30న నాంపల్లి కోర్టులో అల్లు అర్జున్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ మీద ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం మొత్తంగా అల్లు అర్జున్‌కు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది. దీంతో అల్లు అర్జున్‌కు బిగ్ రిలీఫ్ దక్కినట్టయింది. కోర్టు తీర్పుతో ఇక అరెస్ట్ గురించి నో టెన్షన్ అంటూ బన్నీ ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు.

# నీటి కష్టాలకు చెక్

ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్ కూడా రూపొందించాలని ఆదేశించారు. ఇందుకోసం అవసరమైతే ఏజెన్సీలు, కన్సల్టెన్సీలతో కూడా అధ్యయనం చేయించాలని రేవంత్ రెడ్డి సూచించారు. ప్రస్తుతం హైదరాబాద్ మహానగరంలో జనాభాకు సరిపడే విధంగా తాగునీటి సరఫరా చేస్తున్నామని, నీటి సరఫరాకు నగరంలో మొత్తం 9.800 కిలోమీటర్ల మేర డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లతో నీటి సరఫరా చేస్తున్నట్టు సమావేశంలో అధికారులు వివరించారు. జలమండలి ఆదాయ వ్యయాలు ఏమాత్రం ఆశాజనకంగా లేవని వీటిని అధిగమించేందుకు ఆర్థిక శాఖ సమన్వయంతో తక్షణ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సంస్థ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సూచించారు. కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులను తామే సమకూర్చుకోవాలన్నారు. తక్కువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని సూచించారు. అందుకు వీలుగా ప్రాజెక్టు డీపీఆర్లు తయారు చేయించాలన్నారు. మంజీరా నుంచి సిటీలోకి నీటి సరఫరా చేస్తున్న మార్గాల్లో పాత లైన్ వెంబడి ప్రత్యామ్నాయంగా మరో అధునాతన లైన్ నిర్మించేలా ప్రాజెక్టు చేపట్టాలని అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నిర్ధేశించిన గోదావరి ఫేజ్-2 ప్రాజెక్టుకు మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకోవాలా కొండపోచమ్మ సాగర్‌ను నీటి వనరుగా ఎంచుకోవాలా అనే అంశంపై సమావేశంలో చర్చించారు. కన్సల్టెన్సీ ఏజెన్సీలు ఇచ్చిన రిపోర్టుతో పాటు నీటి లభ్యత ఎక్కువగా ఉండటం, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని మల్లన్నసాగర్ నుంచే ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు, సిటీ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీల నీటిని తెచ్చుకునేలా మార్పులకు బోర్డు ఆమోదం తెలిపింది. మరోవైపు గోదావరి ఫేజ్-2 ద్వారా మరింత నీటిని తెచ్చుకొని ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ వరకు తాగునీటి సరఫరాకు డిజైన్ చేసిన ప్రాజెక్టుపై సమావేశంలో చర్చించారు.

# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

ఏసీబీ విచారించే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే ఈ కేసులో ఏసీబీ కంటే దూకుడు ప్రదర్శిస్తోన్న ఈడీ ఇప్పటికే కేటీఆర్‌తో సహా ముగ్గురికి వేరు వేరుగా నోటీసులు జారీ చేసింది. జనవరి 07న విచారణకు హాజరుకావాలని ఈడీ నోటీసులు జారీ చేసింది. ఇక బీఎల్ఎన్ రెడ్డిని జనవరి 02న, అర్వింద్ కుమార్‌ను జనవరి 03వ తేదీన విచారణకు హాజరుకావాలంటూ ఈడీ నోటీసులు జారీ చేయగా తాము హాజరు కాలేమంటూ లేఖలు రాశారు. తమకు సమయం కావాలని కోరటంతో జనవరి 08, 09 తేదీల్లో విచారణకు హాజరు కావాలని మరోసారి ఈడీ నోటీసులు జారీ చేసింది. అయితే బీఆర్?ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో నిర్వహించ తలచిన ఫార్ములా ఈ రేస్ కోసం హెచ్?ఎండీఏ నిధులను నిబంధనలకు విరుద్ధంగా విదేశాలకు తరలించడంపై ఏసీబీ కేసు నమోదు చేసింది. మనీలాండరింగ్ వ్యవహారం కావడంతో ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కూడా కేసు ఫైల్ చేసింది. ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్, మనీలాండరింగ్ యాక్ట్ (పీఎమ్ఎల్ఏ) కింద ఎఫ్?ఐఆర్?లు నమోదు చేసింది. దర్యాప్తులో భాగంగా కేటీఆర్?, అర్వింద్‌కుమార్?, బీఎల్?ఎన్‌రెడ్డికి నోటీసులు ఇచ్చింది. హెచ్?ఎండీఏ బోర్డు అకౌంట్ నుంచి బ్రిటన్‌లోని అకౌంట్కు ఎలాంటి ట్యాక్స్‌లు చెల్లించకుండానే రూ.45.71 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు ఇన్‌కం ట్యాక్స్ ఆడిట్‌లో వెలుగులోకి వచ్చింది. దీంతో హెచ్‌ఎండీఏ బోర్డుకు ఐటీ నోటీసులు ఇచ్చింది. ఇందుకు గానూ హెచ్‌ఎండీఏ నిధుల నుంచే రూ. 8 కోట్ల 6 లక్షల 75 వేల 404 చెల్లించాల్సి వచ్చింది. దీంతో పాటు ఇన్‌స్క్రిప్షన్- ఇంటర్‌స్టేట్ ఛాంపియన్షిప్ క్యాలెండర్ ఫీజు, పర్మిట్ ఫీజు కోసం ఫెడరేషన్ ఆఫ్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్స్ ఆఫ్ ఇండియాకు మరో రూ. 1,10,51,014 హెచ్‌ఎండీఏ చెల్లించింది. ఇలా మొత్తంగా రూ. 54,88,87,043 హెచ్‌ఎండీఏ నిధుల నుంచి చెల్లింపులు జరిగినట్టుగా ఏసీబీ ఆరోపిస్తోంది.

# విస్తరిస్తున్న చైనా కొత్త వైరస్

కరోనా మహమ్మారికి ఏవైతే లక్షణాలు, వ్యాప్తి చెందే గుణం ఉందో సరిగ్గా అలాంటి లక్షణాలు, గుణాలు ఉన్న ఈ హెచ్ఎంపీవీ వైరస్ డేంజర్ బెల్స్ మోగిస్తోంది. దీంతో మరోసారి మానవాళిపై కొవిడ్ లాంటి పడగ తప్పదా అనే గుబులు నెలకొంది. అయితే ఇప్పటివరకు చైనాలోనే విస్తరిస్తున్న ఈ హెచ్ఎంపీవీ వైరస్ ఇతర దేశాలకు కూడా పాకుతోంది. తాజాగా జపాన్, హాంకాంగ్ దేశాల్లో కూడా ఈ హెచ్ఎంపీవీ వైరస్ కేసులు నమోదు అవుతుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీంతో ఆసియా దేశాల్లో ఇప్పుడు హెచ్ఎంపీవీ వైరస్ గుబులు మరింత ఎక్కువైంది. ఇక ఈ హ్యూమన్ మెటాప్‌న్యూమో వైరస్ చైనాను వణికిస్తుంది. ఈ హెచ్ఎంపీవీ వైరస్ కారణంగా లక్షల మంది ఆస్పత్రుల పాలై చికిత్స పొందుతున్నారు. ఇప్పటికే చైనాలోని ఉత్తర ప్రాంతాల్లో ఈ వైరస్ వ్యాప్తి అధికంగా ఉన్నట్లు ఇంటర్నేషనల్ మీడియా పేర్కొంటోంది. ఈ హెచ్ఎంపీవీ వైరస్ కట్టడి కోసం చైనా ఆరోగ్య శాఖ ఇప్పుడు తీవ్ర కసరత్తులు చేస్తుంది. అయితే ఈ హెచ్ఎంపీవీ వైరస్ అనేది ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదని 20 ఏళ్ల క్రితమే దీన్ని గుర్తించినట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఇప్పుడు ఈ వైరస్ చైనాలో శరవేగంగా చాపకింద నీరులాగా వ్యాప్తి చెందుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వైరస్ వెలుగు చూసి 20 ఏళ్లు గడిచినా ఇప్పటికీ దీన్ని నివారణకు వ్యాక్సిన్ గానీ, మందు గానీ కనుగొనక పోవడం గమనార్హం. అయితే ఈ 20 ఏళ్లలో ఈ హెచ్ఎంపీవీ వైరస్ మరింత శక్తివంతంగా మారినట్లు కొన్ని కథనాలు వస్తున్నాయి. ఇప్పటివరకు చైనాలోనే ఉన్న ఈ హెచ్ఎంపీవీ వైరస్, ఇప్పుడు జపాన్, హాంకాంగ్ దేశాలకూ విస్తరించింది. జపాన్ వ్యాప్తంగా 7.18 లక్షల కేసులు నమోదయ్యాయని ఒక్క 2024 డిసెంబర్ నెలలోనే 94,259 కొత్త కేసులు వెలుగుచూసినట్లు జపాన్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ నివేదిక స్పష్టం చేసింది. ఇక జపాన్‌లోని 5 వేల ఆస్పత్రులు, క్లినిక్‌లలో హెచ్ఎంపీవీ వైరస్ బాధితులకు చికిత్స అందిస్తున్నట్లు జపాన్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ వెల్లడించింది. ఇక చిన్నా పెద్దా అని తేడా లేకుండా ఈ హెచ్ఎంపీవీ వైరస్ బాధితుల్లో అన్ని వయసుల వారు ఉన్నారని పిల్లలు, వృద్ధుల సంఖ్య అధికంగా ఉన్నట్లు వివరించింది. మరోవైపు ఈ హ్యూమన్ మెటాప్‌న్యూమో వైరస్ కేసులు హాంకాంగ్ దేశంలోనూ నమోదయ్యాయి. అయితే హాంకాంగ్‌లో చాలా తక్కువ సంఖ్యలో ఉండటం కాస్త ఊరట కల్గించే అంశం. ఇక ఈ వైరస్ వ్యాప్తిని కట్టడి చేసేందుకు హాంకాంగ్ వైద్య శాఖ స్థానిక ప్రజల్లో అవగాహన కల్పిస్తోంది. చైనా నుంచి ఈ హెచ్ఎంపీవీ వైరస్ జపాన్, హాంకాంగ్ దేశాలకు విస్తరించడంతో ప్రస్తుతం ఆసియాలోని మిగితా దేశాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. మరికొన్ని రోజుల్లో ఈ వైరస్ తమ దేశాల్లోనూ వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయనే భయాలు తీవ్రం అవుతున్నాయి.

**- కొత్త వైరస్ కథనాలపై స్పందించిన చైనా**

హెచ్ఎంపీవీ వైరస్ విషయమై వస్తోన్న కథనాల్లో ఎలాంటి వాస్తవం లేదని చైనా తెలిపింది. చైనాలో కొత్త వైరస్ హెచ్ఎంపీవీ కారణంగా ఆసుపత్రుల్లో రద్దీ పెరిగిందని కథనాలు వచ్చాయి. దీంతో చైనా విదేశాంగ శాఖ ఈ కథనాలపై స్పందించింది. కొత్త వైరస్ కారణంగా ఆసుపత్రుల్లో రద్దీ పెరిగిందన్న నివేదికలను కొట్టిపారేసింది. శీతాకాలంలో శ్వాసకోశ వ్యాధుల తీవ్రత సహజమేనని, అయినప్పటికీ గత ఏడాదితో పోలిస్తే తీవ్రత తక్కువగా ఉందని తెలిపింది. విదేశీయులు తమ దేశంలో పర్యటించేందుకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సురక్షితమేనని హామీ ఇచ్చింది. చైనా పౌరులతో పాటు తమ దేశంలోని విదేశీయుల ఆరోగ్యంపై తమ ప్రభుత్వం శ్రద్ధ చూపుతుందని వెల్లడించింది. ఈ మేరకు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ వెల్లడించారు. శీతాకాలంలో శ్వాసకోశ వ్యాధుల నిర్మూలన, నియంత్రణకు సంబంధించి తమ దేశానికి చెందిన నేషనల్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుందని చెబుతున్నారు. దగ్గు, తుమ్ములతో బాధపడే వారి తుంపర్లు, వైరస్ బారిన పడిన వ్యక్తులతో సన్నిహితంగా ఉండటం, కరచాలనం చేయడం, తాకడం వంటి చర్యలతో ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని డాక్టర్లు చెప్పారు. చిన్న పిల్లలు, వృద్ధులు దీని బారిన పడే అవకాశాలు ఎక్కువ. 2001లోనే హెచ్ఎంపీవీని గుర్తించారు. ఈ వైరస్‌కు వ్యాక్సిన్ లేదా నిర్దిష్టమైన చికిత్స లేదు. లక్షణాలకు అనుగుణంగా చికిత్స ఉంటుంది.

# రాష్ట్రంలో పేదరికం పూర్తిగా పోవాలి

కోసమే సచ్చిదానంద పని చేస్తున్నారని కొనియాడారు. 'స్వామీజీని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. సంపద రావాలి ప్రజలు సంతోషంగా ఉండాలి. ఈ విషయంలో వెనకడుగు వేసేదే లేదు. ఆ భగవంతుడి ఆశీస్సులు కూడా మనకు తోడుగా ఉండాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలి. పేదరికం పూర్తిగా పోవాలి. ప్రజలు సంతోషంగా ఉండాలి. పేదరికం పూర్తిగా పోవాలి. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర వైపు తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకుంటాను.

2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం.' అని చంద్రబాబు స్పష్టం చేశారు. అటు, చంద్రబాబు కర్మయోగి అని ఆయన సంకల్పించిన పనులు నిర్విఘ్నంగా జరుగుతాయని గణపతి సచ్చిదానందస్వామి అన్నారు. ఆయన సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండడమే కాకుండా స్వర్ణాంధ్ర సాకారం కావడం తథ్యమని పేర్కొన్నారు. ఆయనకు కనకదుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ఊపందుకోనున్న ఆర్ఆర్ఆర్

సంక్రాంతి లోగా పూర్తి చేయాలన్నారు. అటవీ శాఖ పరిధిలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. అటవీ శాఖ, ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. సమన్వయం కోసం ఈ రెండు శాఖల నుంచి ఒక్కో అధికారిని ప్రత్యేకంగా నియమించాలన్నారు. ఈ రెండు శాఖలు సమావేశమై సంబంధిత శాఖల పరిధిలోని భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. తెలంగాణలోని ప్రతి మండల కేంద్రం నుంచి ఆ మండలంలోని గ్రామాలకు బీటీ రోడ్డు ఉండాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రోడ్డు వెడల్పు కార్యక్రమాలు డిజైన్ చేయాలన్నారు. ఈ రోడ్ల నిర్మాణాల కోసం విడతల వారీగా నిధులు విడుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్డు లేని గ్రామం ఉండవద్దన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, ధనసరి సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**- ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి రూ.7,104.06 కోట్లు**

ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి కేంద్రం ఐదు ప్యాకేజీల్లో పనులు చేపట్టడానికి టెండర్లను పిలిచింది. రెండేళ్లలో ఉత్తరభాగం పనులను పూర్తి చేయాలని కేంద్రం మెలిక పెట్టింది. దీన్ని కేంద్రం గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేగా నిర్మించనుంది. ఈ రహదారి నాలుగు వరుసలుగా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఎన్‌హెచ్ఏఐ నిర్మించనుంది. ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి రూ.7104.06 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. కేవలం ఉత్తర భాగం పొడవు 161.518 కిలోమీటర్ల మేర నిర్మాణ పనులు చేపట్టనున్నారు.

**- ఐదు ప్యాకేజీల్లో నిర్మాణ పనులు**

- మొదటి ప్యాకేజీ కింద సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి రెడ్డిపల్లి వరకు 34.518 కి.మీ. నిర్మాణానికి రూ.1,529.19 కోట్లు ఖర్చు చేయనున్నారు.
- రెండో ప్యాకేజీ రెడ్డిపల్లి గ్రామం నుంచి ఇస్లాంపూర్ గ్రామం వరకు 26 కి.మీ. నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణం. ఇందుకు రూ.1,114.80 కోట్లు ఖర్చు చేయనున్నారు.
- మూడో ప్యాకేజీలో ఇస్లాంపూర్ గ్రామం నుంచి ప్రజ్ఞాపూర్ వరకు 23 కి.మీ. దీని నిర్మాణానికి రూ.1,184.81 కోట్లను ఖర్చు చేయనున్నారు.
- నాలుగో ప్యాకేజీ కింది ప్రజ్ఞాపూర్ నుంచి రాయగిరి వరకు 43 కి.మీలలో నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణం. దీనికి రూ.1,728.22 కోట్లను ఖర్చు చేయనున్నారు.
- ఐదో ప్యాకేజీ కింద రాయగిరి నుంచి తంగడ్‌పల్లి గ్రామం వరకు 35 కి.మీ దూరంతో నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణం. ఇందుకు రూ.1,547.04 కోట్లను ఖర్చు చేయనున్నారు.

**- 11 ఇంటర్ ఛేంజ్‌లు**

ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో నిర్మించనున్న నాలుగు వరుసల రహదారికి 11 జాతీయ, రాష్ట్ర రహదారులను అనుసంధానించనున్నారు. గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేగా దీనిని అనుసంధానంగా ఉండే మార్గాల ద్వారా హైదరాబాద్‌తో పాటు నగర శివారులోకి కూడా వెళ్లకుండానే నేరుగా ఇతర రాష్ట్రాలకు ప్రయాణం చేయవచ్చు. అంతే కాకుండా ఇతర జిల్లాలకు నేరుగా వెళ్లవచ్చు. దీనివల్ల సమయం, ఖర్చులు ఆదా అవుతాయి.

# అట్టహాసంగా నేవీ విన్యాసాలు

**విశాఖపట్నం** విశాఖ సాగర తీరంలో తూర్పు నౌకాదళం సాహస విన్యా సాల ప్రదర్శన అట్టహాసంగా జరి గింది. ఈ నెల 4వ తేదీన ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఎదు ట విన్యాసాల ప్రదర్శన జరగనుం ది. దీనికి రిహార్సల్గా అన్నిరకాల విన్యాసాలు ప్రదర్శిం చారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన లేజర్ షో, డ్రోన్ల ప్రదర్శన నగర వాసులను అలరించాయి. ఆకాశంలో ఎగురు తున్న హెలికాప్టర్ నుంచి పారా చ్యూట్ సాయంతో కిందకు సురక్షితంగా దిగే విన్యాసాలను ప్రదర్శించారు.గత కొద్ది రోజులుగా జరుగుతున్న రిహార్సల్స్ ను ప్రజలు ఆశక్తికరంగా తిలకించారు.

# కాకినాడ బీచ్‌లో భద్రత పెంపు

కాకినాడ

కొత్త సంవత్సరం,సంక్రాంతి నేపథ్యంలో కాకినాడ సముద్ర తీరానికి పెద్దఎత్తున పర్యాటకులు తరలివస్తున్నారని,తీరంలో భద్రతకోసం పోలీసు సిబ్బందిని పెంచుతున్నామని కాకినాడ మెరైన్ పోలీస్ స్టేషన్ సీఐ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కాకినాడ సూర్యారావు పేట వద్ద సముద్రంలో ప్రమాదాల నివారణ చర్యలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.సంక్రాంతి సెలవులు అయ్యేవరకు 14 మంది భద్రత సిబ్బంది చర్యల్లో పాల్గొం టారని సీఐ తెలిపారు.

# అర్ధరాత్రి వేళ హోరెత్తిన దెందులూరు

**దెందులూరు** దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదిన వేడుకలు దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో అర్ధరాత్రి నుంచి అభిమానుల భారీ కోలాహలం నడుమ ఘనంగా ప్రారంభమైయింది. భారీ కేరింతలు, బాణా సంచా వెలుగులు మధ్య అట్టహాసంగా సాగిన వందలాది కేక్ కటింగ్ కార్యక్రమాలు జరిగాయి. ప్రతి ఒక్క అభిమానిని ఆప్యాయంగా పలకరిస్తూ కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యే. వేలాదిగా అభిమానులు తరలి వస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ముందస్తు జాగ్రత్తగా బారికేడ్లు,బందోబస్తు ఏర్పాట్లు చేసారు

# రెండు బెల్టు షాపుల మధ్య పోటీతత్వం..

**- తీవ్ర ఘర్షణ దారితీసిన ఘటన..**

**- సూర్యాపేట మండలం, గాంధీనగర్ లో చోటు చేసుకున్న సంఘటన.**

**సూర్యాపేట** జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లోని పెద్దమ్మతల్లి దేవాలయం సమీపంలో "జక్కలి అంజమ్మ", "బాలెంల నాగమ్మ" కుటుంబాలు పక్కపక్కనే కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ.. అందులో గుట్టుచప్పుడు కాకుండా మద్యం విక్రయిస్తున్నారు. వ్యాపార విషయంలో.. వీరిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఇదే విషయంలో.. మంగళవారం రాత్రి ఇరువర్గాల కుటుంబ సభ్యులు ఘర్షణ పడ్డారు. మరుసటి రోజున 'బాలెంల నాగమ్మ' తో పాటు మరో పదిమంది.. 'జక్కలి అంజమ్మ' దుకాణంపైకి వెళ్లి.. ఆమెతోపాటు భర్త రమేష్, కుమారుడు విగ్నేష్, సహా మరో ముగ్గురిపై దాడికి పాల్పడ్డారు. దాడి ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలు నిక్షిప్తమయ్యాయి. ఈ దృశ్యాలు సామాజిక మధ్యమాల్లో వైరల్ గా మారాయి. ఇదిలా ఉండగా.. దాడికి పాల్పడిన వారిలో నోముల శివాని యువకులపై.. జక్కరి అంజమ్మ వర్గీయులు గురువారం ప్రతి దాడికి పాల్పడ్డారు. ఈ సమయంలోను ఫోనులో తీసిన దృశ్యాలు సామాజిక మధ్యమాల్లో చెక్కర్లు కొట్టాయి. ఇరువర్గాలపై పోలిసులు కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేపట్టారు.

# ఐఐటిలో డిప్యూటీ సీఎం భట్టి పర్యటన

**సంగారెడ్డి** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుక్రవారం ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ కి చేరుకున్నారు. తరువాత అయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఐఐటీ హైదరాబాద్-సింగరేణి మధ్య ఖనిజ పరిశోధన, ఉత్పత్తులపై ఒప్పంద కార్యక్రమానికి అయన హాజరైయారు. ఇండియా- ఆస్ట్రేలియా దేశాల మధ్య క్రిటికల్ మినరల్ రీసెర్చ్ పై ఐఐటీ హైదరాబాద్ లో రెండు రోజుల పాటు వర్క్ షాప్ జరుగుతోంది

# ధర లేక టమాట పంట అగ్గిపాలు

**మెదక్** టమాటాకి మార్కెట్లో ధర లేకపోవడంతో ఒక రతు పంటను తగులబెట్టాడు. శివంపేట (మం) నవాబుపేట గ్రామంలో ఘటన జరిగింది. రైతు రవి గౌడ్ నాలుగు ఎకరాల్లో టమాటా సాగు చేసాడు. మార్కెట్లో టమాట బాక్స్ 50 రూపాయలకు మించి ధర రాలేదు. కూలీల ఖర్చు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేసాడు.

వేసిన టమాటా పంట మొత్తం పీకేసి తగలబెట్టాడు. మరికొంతమంది రైతులు గిట్టుబాటు లేకపోవడంతో పంటను కోయకుండా వదిలేసారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**మెదక్** మెదక్ జిల్లా నర్సాపూర్ ఫారెస్ట్ లో రోడ్డు ప్రమాదం జరిగింది. నర్సాపూర్ నుండి హైదరాబాద్ వెళ్తున్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న రెండు ఆటోలను ఢీకొట్టింది. ఘటనలో ఇద్దరు మృతి చెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా వుంది. గాయపడిన వారిని నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

**- మంత్రి పొన్నం ప్రభాకర్ - ప్రమాదాలు తగ్గడానికే ప్రభుత్వం ప్రయత్నిస్తోంది**

**- ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే చాలావరకు ప్రమాదాలు ఉండవు**





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.పాఠశాల విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రతా పై ఫ్లకార్డు లతో రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. రహదారి భద్రతా పోస్టర్ , పాంప్లెట్ ఆవిష్కరించారు.రవాణా శాఖ కార్యాలయం ప్రాంగణంలో ఎలక్ట్రిక్ వెహికిల్ చార్జింగ్ స్టేషన్ ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, విశ్వ ప్రసాద్ అడిషనల్ సీపీ ట్రాఫిక్, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు శుక్రవారం ప్రారంభం అయింది. రోడ్డు భద్రతా మాసోత్సవాలు అందరూ రోడ్డు బద్రత పై అవగాహన కల్పించాలి , ప్రమాదాలు నివారించాలని ఈ కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ లో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ రవాణా శాఖ, పోలీస్ శాఖ ,విద్యా శాఖ అన్ని రకాల డిపార్ట్మెంట్ లు ఈ కార్యక్రమాన్ని తీసుకోవాలని రవాణా శాఖ పక్షాన కోరడం జరిగింది. రోడ్డు భద్రత పై ఎవరికి వారు అవగాహన చేసుకొని అమలు చేసోవాలి. ప్రజలు చైతన్యం కావాలి సామాజికంగా ముందుకు పోవాలి. ప్రతి పాఠశాల లో యునిసెఫ్ సహకారంతో ప్రతి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సంవత్సరం 500 ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో ఈ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేస్తమన్నారు. చిన్న తనం నుండి ట్రాఫిక్ పై అవగాహన కల్పించాలని తెలిపారు.ఏ కార్యక్రమం అయినా చిన్నప్పుడు నేర్చుకున్నది పెద్దైన తరువాత ఉపయోగపడుతుందన్నారు.ట్రాఫిక్ రూల్స్ పై సిలబస్ లో మరింత పెట్టేలా క్యాబినెట్ లో మాట్లాడతామన్నారు.ఇప్పటి వరకు దాదాపు 7 వేల కేసులు చేశాం.7 వ తేది జాతీయ రవాణా రోడ్డు శాఖ మంత్రి గడ్కారీ చేత జాతీయ రవాణా సమావేశం జరుగుతుందన్నారు. అక్కడ రోడ్డు బద్రత పై చర్చిస్తామన్నారు. రోడ్డు నిబంధనలు ఉల్లంగించిన వాటిపై లైసెన్స్ లు రద్దు చేస్తాం.. అయిన అలాగే చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రూల్స్ బ్రేక్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. రోడ్డు రవాణా ,ఆర్టీసీ, భవనాలు రోడ్డు ప్రమాదాలను జరిగే బ్లాక్ పాయింట్స్ ను గుర్తించి తొలగిస్తామని తెలిపారు.హైదరాబాద్ లో ట్రాఫిక్ పై వాహనదారులకు అవేర్నెస్ కల్పిస్తామన్నారు. నగరంలో అనేక జంక్షన్ లు వస్తున్నాయని దానితో ట్రాఫిక్ సమస్య తీరే అవకాశాలు ఉన్నాయన్నారు.రోడ్డు భద్రత పై ప్రతి ఒక్కరూ ఒక

## తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విట్టల్





**ధర్పల్లి (ప్రశ్న న్యూస్ )** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రం లో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన బీసీ లెక్చరర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే సతీమణి సావిత్రి బాయి పూలే జన్మదినం ను మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడిదల చేయటం హర్షణీయం అని తెలంగాణ బీసీ లెక్చరర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విట్టల్ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు. మహిళా అభ్యుదయానికి కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి భాయి పూలే ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని ధర్పల్లి కలశాలలో విద్యార్థులకు బహుమతులు బహుకరించారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ శ్రీనాథ్ ,సురేష్ బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు

## హోంవర్క్ చేయలేదని విద్యార్థిని కొట్టిన టీచర్



**ఉప్పల్** రామంతపూర్, గణేష్ నగర్ లోని కాకతీయ హైస్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న 13 సంవత్సరాల విద్యార్థి పై మ్యాథ్స్ సబ్జెక్టు టీచర్ ఘన్ శ్యామ్ దాడి కి దిగాడు. క్లాస్ కు జియోమెట్రీ బాక్స్ తీసుకు రాలేదని, హోంవర్క్ చేయలేదనే కారణంతో చితకబాదాడు. దాంతో విద్యార్థికి భుజం పైన తీవ్ర గాయాలు అయ్యాయి. విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వాహనాలను దగ్ధం చేసిన ఆకతాయిలు

**విజయవాడ** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కుమ్మరిపాలెం సెంటర్ సమీపంలోని వీధిలో గంజాయి మత్తులో ఆకతాయి ఐదు ద్విచక్ర వాహనాలను, చుట్టుపక్కల గృహాలకు సంబంధించిన ఆరు బయట ఉన్న వస్తువులను తగలబెట్టిన సంఘటన ఆ ప్రాంతంలో కలకలం రేపింది.

ఈ ప్రాంతంలో ప్రతిరోజు గంజాయి మత్తులో యువకులు హంగామ సృష్టిస్తున్నారని, భవానిపురం పోలీసులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న తూతూ మంత్రం చర్యలతో చూసిచూడనట్లు పోతున్నారని, దీనివల్ల ఈ బ్లేడ్ బ్యాచ్ గంజాయి బ్యాచ్ ఒకలు మరింత రెచ్చిపోయి ఏకంగా గృహాలను తగలబెడతానికి కూడా సిద్ధపడటం దారుణమని ఈ సందర్భంగా స్థానికులు వాపోతున్నారు.. కాగా అర్ధరాత్రి యువకుడు వాహనాలకు నిప్పు పెట్టే దృశ్యాలు సీసీ కెమెరాలు నిక్షిప్తం అయ్యాయి.. ఈ సంఘటనపై భవానిపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేయాలి

**పెద్దపల్లి** ప్రభుత్వ పాఠశాలల్లో చదువు కునే విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కార్యక్రమాన్ని సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి , జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి మండలం నుంచి ఒక మహిళా ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే చాలా కృషి చేశారని, దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభించారని అన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మనం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్సిలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**మంథని** తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని మంథని మండల విద్యా వనరుల కేంద్రంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. మండల విద్యాధికారిణి దాసరి లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ జయంతి ఉత్సవాల సమావేశంలో పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని సావిత్రిబాయి పూలే కు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి లక్ష్మి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే యావత్ తెలుగు సమాజానికే కాకుండా భారత దేశంలోని మహిళలకు విద్య అవసరం యొక్క ఆవశ్యకతను వివరించిన ప్రచారం చేసిన మహామనిషి అని, ఆమె కృషి వల్లనే అట్టడుగు వర్గాల మహిళల కు విద్య ఫలాలు అందాయని అన్నారు.

అట్టి మహోన్నతమైన వ్యక్తిత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి ఉపాధ్యాయులు, ముఖ్యంగా మహిళ ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలల్లోని బడుగు బలహీన వర్గాల తోపాటు అన్ని సామాజిక వర్గాల విద్యార్థినీ విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధికి కృషి చేయాలని, అట్టి కృషిలో తమ వంతు పాత్రను నిర్వహించి ఈ సమాజం ముందుకు వెళ్లేలాగా తోడ్పాటు అందించాలని కోరారు. ఇట్టి వారి గొప్ప కృషికి అధికార యంత్రాంగం తరపున తాము కూడా అవసరమైన సహాయ సహకారాలు అందించి సమాజాభ్యున్నతిలో పాలుపంచుకుంటామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో టి ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు బహూత్ కిషోర్, పి.ఆర్.టి.యు మండల అధ్యక్షుడు ఎర్రం రమేష్, ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణీ

**మంథని** మంథని బాలికల ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు దాతల సహాయంతో అల్పాహారాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత పంపిణీ చేశారు. ఇదే పాఠశాలలో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయుడు చౌడారపు శ్రీనివాస్ వారి తల్లి గారి జ్ఞాపకార్థం నెల రోజుల పాటు 50 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి పది రూపాయల విలువచేసే అల్పాహారాన్ని అందించారు. అదేవిధంగా మల్హర్ మండల్ లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గజాడి మహేష్ 50 మంది విద్యార్థులకు ఐదు రోజులకు సరిపడా అల్పాహారాన్ని అందించారు. వాటిని శుక్రవారం విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులకు సాయంత్రం ఐదున్నర వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున అల్పాహారం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని దాతల దృష్టికి తీసుకురాగా వారు అల్పాహారాన్ని అందించడం జరిగింది. అల్పాహారం అందించిన ఉపాధ్యాయులు శ్రీనివాస్ ,మహేష్ కు పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## బీసీలను వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్

**హైదరాబాద్** కాంగ్రెసు పార్టీ బీసీ డిక్లరేషన్ పేరుతో బలహీన వర్గాలకు బలమైన వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్వి నాయకులు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నేడు ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో జరిగే బీసీమహా సభకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బిఆర్ఎస్వి నాయకుడు మధు ఆధ్వర్యంలో విద్యార్థులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు మాట్లాడుతూ బీసీ కులాలు కుల సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల మాదిరిగా మళ్లీ తెలంగాణ బీసీలను కూడా మోసం చేయకుండా అందరం అప్రమత్తంగా ఉండాలన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను కాంగ్రెస్ నాయకులు ప్రకటించారని, అధికారం వచ్చిన ఆరు నెలల లోపే బీసీ కుల గణన అని చెప్పి కేవలం అసెంబ్లీ తీర్మానంతోనే సరిపెట్టరాన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ప్రభుత్వం ఎన్నికలకు నిర్వహించడం పై ఆలోచన చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## అక్టోపస్ 3వ బెటాలియన్ పాసింగ్ ఔట్ పెరేడ్

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని అక్టోపస్ లో 3వ బేటాలియన్ దీక్షాంతం పెరేడ్ కార్యక్రమానికి రాష్ట్ర ఇంటలిజెన్స్ డీజీపీ శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయారు.
శివధర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా 3వ బేటాలియన్ లో శిక్షణ పొందిన 288 మంది కానిస్టేబుల్ కు శుభాకాంక్షలు తెలిపారు. మీ రాకతో రాష్ట్రములో శాంతి భద్రతలు బలోపేతం అవుతయాని ఆశిస్తున్నా. సైబర్, ఆర్థిక, ఉగ్రవాదం వంటి సేవలలో సంవర్ధవంతంగా పనిచెయ్యాలి. శాంతి భద్రత సమయంలో నెలల తరబడి పనిచేయాలిసిన అవసరం ఉంటుంది. శాంతికి భంగం కలిగించే ధర్నాలు, ఉద్యమాలు వంటి వాటిని సంవర్ధంతంగా ఎదురుకోవాలి. పోలీసులకు పరిమితమైన స్వేచ్ఛ మాత్రమే ఉంటుంది,రాజకీయం వంటి వాటిలో సభ్యత్వం ఉండరాదు, మనకు పోలీసులకు ఎలాంటి సంఘాలు ఉండవు, పోలీసుల అసోసియేషన్ మాత్రమే ఉంటుందని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. భారత 33 రాజ్యాంగం లో నేవి, వాయు, పోలీసులకు కఠినమైన నిబంధనలు ఉయ్యాన్నారు. ఇతర ఉద్యోగాలతో మనం పోల్చుకోవడం సమంజసం కాదు. సోషల్ మీడియాపట్ల పోలీసులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డిపార్ట్మెంట్ కి ఎలాంటి సమయంలో చెడ్డపేరు తెవొద్దు,ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దు. పోలీసు వ్యవస్థకు గౌరవాన్ని తీసుకొస్తరని ఆశిస్తున్నాని రాష్ట్ర ఇంటలిజెన్స్ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. 3 వ బేటాలియన్ కమాండెంట్ జమీల్ భాషా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్,తమిళనాడు,అస్సాం, కర్ణాటక రాష్టాలలో సేవలందించారు. దీక్షంత్ పెరడ్ 288 మంది శిక్షణ పొందారు. మావోయిస్ట్,శాంతిభద్రతలు,విఐపి సెక్యూరిటీల నిర్వహిస్తామని తెలిపారు.శిక్షణలో భాగంగా ప్రథమ చికిత్స సంబందించిన నైపుణ్యాలు నేర్పించమన్నారు. తరువాత ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారికీ బహుమతులను ప్రదానం చేసారు.

## ఆపిల్ కిడ్స్ పాఠశాలలో సావిత్రిబాయి జయంతి

కమాన్ పూర్ మండల కేంద్రంలోనిఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఘనముగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనముగా జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం, నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి, సమాజంలో రుగ్మతల రూపుమాపేందుకు కృషి చేసిన సంఘసంస్కర్త, దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి,అని విద్యార్థి విద్యార్థులకు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మహిళ ఉపాధ్యాయురాలను పాఠశాల కరస్పాండెంట్ ఘనంగా సన్మానించారు అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణి మాట్లాడుతూ మహిళలు అందరూ అన్ని రంగాల్లో ముందుకు రావాలని తెలియజేశారు మాకు ఈ టీచర్ మృతి ఎంతగానో తృప్తినిస్తుందని దీనికి కారణం సావిత్రిబాయి పూలే అని వారు ఆమె చేసినటువంటి సేవలను కొనియాడారు ఇందులో భాగంగా పాఠశాల ఉపాధ్యాయురాలు భూలక్ష్మి గౌతమి జేబా ఫౌజీయ చామంతి రజిత పాల్గొన్నారు.

## జాతీయ రహదారి విస్తరణకు అడ్డుగా మారిన మతపరమైన కట్టడాలను తొలగించాల్సిందే

**రంగారెడ్డి** హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి విస్తరణ లో ఆలస్యంపై చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసారు. శంషాబాద్ (మం) లోని పాల్మాకుల్ వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి విస్తరణ నేపథ్యంలో నిర్వాసిత బాధితులనుఅయన కలిసారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి వంకర్లు తిరుగుతోంది.

మతాలకు అతీతంగా జాతీయ రహదారి విస్తరణకు అడ్డుగా మారిన మతపరమైన కట్టడాలను తొలగించాల్సిందేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ఓటు బ్యాంకు రాజకీయాల వల్లనే పదేళ్లుగా హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి విస్తరణ పనులు ముందుకు సాగడం లేదు. విస్తరణకు అడ్డుగా మారిన మతపరమైన కట్టడాలను తొలగించడానికి స్థానికులు అంగీకరిస్తున్నా బయట వ్యక్తులు అడ్డుపడుతున్నారు. విస్తరణకు అడ్డుగా ఉన్న మతపరమైన నిర్మాణాలను తొలగించకుండా ప్రజలు నివసించే ఇళ్లను కూలుస్తారా. విస్తరణకు అడ్డుగా మారిన మతపరమైన కట్టడాలను తొలగించకపోతే ఎలాంటి ఆందోళనకైనా సిద్ధమని అన్నారు.ఈ విషయంపై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాస్తానని అన్నారు.

## వలలో చిక్కుకున్న భారీ కొండచిలువ

**జగిత్యాల** జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపు వద్ద వాగులో భారీ కొండచిలువ వలకు చిక్కింది. గతంలో చేపలు పెట్టేందుకు వాడిన వలను మత్స్యకారులు వదిలిపెట్టి వెళ్లిపోగా వలలో చిక్కిన చేపలను తినేందుకు ప్రయత్నించి వలలో చిక్కుకుంది.

రెండు రోజులుగా వల నుంచి బయటకు రావడానికి ప్రయత్నించిన కొండ చిలువ బయటకు రాలేకపోయింది. కొండచిలువను గమనించిన స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వగా అధికారులు నీటిలో దిగి వల నుంచి విడిపించి అడవి ప్రాంతంలో వదిలిపెట్టారు.

## మేడ్చల్ మున్సిపల్ 14వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )**మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులో సీసీ రోడ్డు పనులకు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు స్థానిక కౌన్సిలర్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డితో కలిసి మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మరి దీపికా నర్సింహారెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపల్ పరిధిలో అన్ని వార్డులలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. మేడ్చల్ మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 14వ వార్డు పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారం కు ఎల్లవేళల కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సావిత్రి భాయి పూలే కు నివాళులు అర్పించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )** మేడ్చల్ మున్సిపల్ బీజేపీ కార్యాలయంలో మున్సిపల్ అధ్యక్షులు కొండం ఆంజనేయులు ఆధ్వర్యంలో సావిత్ర భాయి పూలే జయంతి సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి.సావిత్ర భాయి పూలేకు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యాయిని. రచయిత్రి. నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసి కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి స్త్రీ ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలకు పరిష్కారం చదువు ఒకటే ఆయుధమని ప్రపంచానికి చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి సావిత్రి భాయ్ ఫులే. పూలే దపంతులు తన ఇల్లునే పాఠశాలగా మార్చి మహిళలందరికీ విద్యాబోధన చేశారు.కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేసినారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మున్సిపాల్ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్, బీజేపీ సీనియర్ నాయకులు సర్వేశ్వర్ రెడ్డి. మైసరి రాజు.రాష్ట్ర బీజేవైఎం ఎక్జుక్యూటివ్ మెంబర్ రాగం అర్జున్.హరిబాబు రెడ్డి.నాయకులు వంశీధర్ రెడ్డినాగరాజు. బీజేవైఎం నాయకులు వంశీ విజయ్, కేశవా రెడ్డి. జాకట బాబు. రాజు,.అవినాష్ చారి.అభినవ్ గౌడ్.చేతన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని గిర్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అంజయ్య మాట్లాడుతూ పిల్లలందరూ సావిత్రిబాయి పూలే ని ఆదర్శంగా తీసుకుని బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూపూలే దంపతులు విద్యకు దూరంగా ఉన్న అనేక వర్గాల కోసం బడులని ఏర్పాటు చేశారని కొనియాడారు. మనువాదుల చేత ఎన్ని అవమానాలు ఎదురైనా చలించలేదు, మూఢనమ్మకాల నిర్మూలన, సమానత్వం, సామాజిక చైతన్యంఅన్ని విద్య ద్వారానే సాధ్యమవుతుందని బలంగా నమ్మి సమాజాన్ని చైతన్యం చేశారని అన్నారు. భారతదేశంలో బాలికల విద్య కోసం 1848 జనవరి 1న మొదటి బాలికల పాఠశాల ఏర్పాటు చేసిన మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని గుర్తుచేశారు. బాలికలు సమాజంలో సమానంగా గౌరవింపబడాలని ఉపాధ్యాయులుగా సావిత్రిబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరినీ ఘనంగా సత్కరించారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు జనార్ధన్ పాట రూపం లో సావిత్రిబాయి పూలే దంపతులు చేసినటువంటి సేవల్ని వినిపించారు. మహిళా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం చేయడానికి సావిత్రిబాయి పూలే స్ఫూర్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, శివకుమార్, వాణి, మంజుల, శైలజ, సౌజన్య, చరిత, శ్రీ లక్ష్మీ, సుజాత పాల్గొన్నారు.

# వైసీపీకి షాక్ ఇవ్వనున్న ఎమ్మెల్సీలు

**విజయవాడ :** ఏపీలో అధికారం కోల్పోయిన వైసీపీకి వరుస పెట్టి షాక్‌లు తగులుతున్నాయి. ఓవైపు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు వలస బాట పడుతుండగా..ఇక సిట్టింగ్ ఎమ్మెల్సీలు కూడా జంపింగ్ జపాంగ్ అంటున్నారు. మండలిలో మెజార్టీ ఉండటంతో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తున్న వైసీపీకి సొంత పార్టీ ఎమ్మెల్సీలు ఝలక్ ఇస్తున్నారు. పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, బల్లి కల్యాణ్ చక్రవర్తి ఇప్పటికే టీడీపీలో చేరారు. ఆ ముగ్గురి రాజీనామాలను మండలి ఛైర్మన్ ఆమోదించలేదు.ఇక లేటెస్ట్‌గా జయమంగళ వెంకటరమణ జనసేన కండువా కప్పుకున్నారు. ఇక రాయలసీమకు చెందిన ఎమ్మెల్సీ, మండలి వైస్ ఛైర్మన్ జకియా ఖానమ్..ఈ మధ్యే కడప పర్యటనకు వెళ్లిన డిప్యూటీ సీఎం పవన్‌ను కలిశారు. అంతకముందు మంత్రి లోకేశ్‌ను కలిశారు జకియా. అయితే టీటీడీ సిఫార్సు లేఖల విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న జకియాను చేర్చుకోవడంపై టీడీపీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే జనసేనలో చేరే ప్రయత్నాలు ముమ్మరం చేశారట జకియా. ఇక ఇందుకూరి రఘురాజు టీడీపీ కండువా కప్పుకోకపోయినా ఎన్నికల ముందు కూటమి గెలుపునకు సహకరించారు.ఏపీ శాసనమండలిలో 58 మంది సభ్యులకు గాను ప్రస్తుతం వైసీపీకి 30 మంది, టీడీపీకి 9, జనసేనకు 1, పీడీఎఫ్‌కు 2, ఇండిపెండెంట్లు 4, నామినేటెడ్ సభ్యులు 8 మంది ఉన్నారు. అయితే వైసీపీ 30 మంది సభ్యుల్లో చాలా మంది టీడీపీలోకి టచ్‌లోకి వెళ్లినట్లు జరుగుతున్న ప్రచారమే హీట్ పుట్టిస్తోంది. రాయలసీమకు చెందిన ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్సీలు టీడీపీలో చేరడానికి సిద్ధమవుతున్నారని టాక్. అదే విధంగా వైసీపీ మద్దతుతో ఉపాధ్యాయ కోటాలో గెలిచిన ఇద్దరు ఎమ్మెల్సీలు కూడా సైకిల్ సవారీకి ఆసక్తిగా ఉన్నారంటున్నారు.అయితే ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చుకునే విషయంలో టీడీపీ ఆచితూచి వ్యవహరిస్తోంది. గత ఐదేళ్లలో టీడీపీ లీడర్లు, క్యాడర్‌ను ఇబ్బంది పెట్టిన వారిని ఎట్టి పరిస్థితుల్లో పార్టీలో చేర్చుకోకూడదని భావిస్తున్నారు. అందుకే దాదాపు పది మంది మండలి సభ్యులు టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నా, సైకిల్ పార్టీ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం లేదట. ఇదే ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ డిబేట్‌గా మారింది.టీడీపీ డోర్స్ ఓపెన్ చేస్తే మండలిలో వైసీపీ సీట్ల సంఖ్య తగ్గడం ఖాయమన్న చర్చ జరుగుతోంది. అయితే వైసీపీ బలాన్ని మండలిలో తగ్గించేద్దామని కూటమి వేస్తున్న స్కెచ్‌కు పలువురు ఎమ్మెల్సీలు అట్రాక్ట్ అవుతున్నారు. కొందరు ఎమ్మెల్సీలు అయితే తామంతట తామే..అయితే టీడీపీలో లేకపోతే జనసేనలో చేరేందుకు ఉవ్విళ్లూరుతున్నారటమరోవైపు పార్టీ కండువా మారిస్తే అనర్హత వేటు పడుతుందన్న అంశం తెరమీదకు వస్తోంది. పార్టీ మారిన ఎమ్మెల్సీల విషయంలో వైసీపీ న్యాయపోరాటం చేస్తోంది. మండలి ఛైర్మన్‌కు ఫిర్యాదు చేసి ఒత్తిడి తెస్తుంది. అయితే ఎమ్మెల్సీలు రాజీనామా చేసి పార్టీ మారుతుండటం..వాళ్ల రిజైన్ లెటర్లు మండలి ఛైర్మన్ దగ్గర పెండింగ్‌లో ఉండటంతో ఇప్పటికే పార్టీ మారిన ఎమ్మెల్సీలకు సమస్యలు రావడం లేదు. నలుగురైదుగురు వెళ్లినా ప్రస్తుతానికి అయితే శాసన మండలిలో వైసీపీ సేఫ్‌గానే ఉంది. పెద్ద మొత్తంలో ఎమ్మెల్సీలు పార్టీ మారేందుకు రెడీ అయితే మాత్రం విలీనం వైపు అడుగులు పడే అవకాశం ఉంది. ప్రస్తుతం మండలిలో ప్రతిపక్ష నేతగా వైసీపీని లీడ్ చేస్తున్నారు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.గత ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే టికెట్ దక్కని నేతలు కొందరు ఎమ్మెల్సీలు.. తమ సొంత పనుల కోసం, వ్యక్తిగత అవసరాల కోసం జంప్ అవుతున్న వారు మరికొందరు ఉన్నారు. ఇలా అధికారం కోల్పోయిన షాక్ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న వైసీపీకి వరుస ఝలక్‌లు ఇబ్బందికి గురి చేస్తున్నాయి. చూడాలి మరి రాబోయే రోజుల్లో ఇంకా వైసీపీ లీడర్లు ఎవరో..కూటమి టార్గెట్‌లో ఉన్న నేతలెవరో.

# ముందుకు సాగేదెలా...

**విజయవాడ :** వైసీపీ అధినేత జగన్ కు ఇప్పుడు ఎన్నడూలేని విధంగా భయం పట్టుకుంది. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. బీజేపీయే జమిలి ఎన్నికలు జరిగినా అధికారంలోకి వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో తనకు ఇక ఆంధ్రప్రదేశ్ లో గెలుపునకు అవకాశం లేదన్న భయం ఆయను వెంటాడుతుందని చెబుతున్నారు. జగన్ బీజేపీ పెద్దలతో సఖ్యత గా ఉన్నప్పటికీ ఆ పార్టీతో నేరుగా సంబంధాలు మాత్రం పెట్టుకోలేదు. పొత్తు కుదుర్చుకోకపోవడం వల్లనే మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలయ్యామని గట్టిగా నమ్ముతున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ మళ్లీ అదే కూటమితో పోటీ పడి తన పార్టీ విజయం వైపు వెళుతుందా? అన్న అనుమానం క్యాడర్ తో పాటు లీడర్ లోనూ కలుగుతుంది. ఎన్నికల ఫలితాలు వచ్చినప్పుడే జగన్ ఈవీఎంల మీద నెపం నెట్టారు. ఈవీఎంల ద్వారా మ్యాజిక్ చేయకపోతే కూటమికి అంత భారీ స్థాయిలో విజయం దక్కేది కాదని, అదే సమయంలో తమకు కూడా అంత తక్కువ సంఖ్యలో సీట్లు వచ్చేవి కావని నమ్ముతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లోనూ బీజేపీ విజయం సాధించడం వెనక ఈవీఎంలే కారణమని చెబుతున్నారు. అనేక ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో జమిలి ఎన్నికలు వచ్చినప్పటికీ ఈసారి కూడా తనకు విజయం దక్కే అవకాశాలు ఎంత వరకూ ఉన్నాయన్న దానిపై అనేక అనుమానాలు వైసీపీ నేతల్లో వ్యక్తమవుతున్నాయి. కూటమి బలంగా ఉండటంతో పాటు బీజేపీతో కలసి ఉండటంతో వచ్చే ఎన్నికల్లోనూ అధికారానికి దూరంగా ఉంటామని భావిస్తున్నారు. అది గ్రహించి వైసీపీ నుంచి కీలక నేతలు పార్టీని వీడి వెళ్లిపోతున్నారన్నది కూడా జగన్ దృష్టికి వచ్చిందట. కూటమిని వచ్చే ఎన్నికల్లోనూ ఎదుర్కొనడం కష్టమని భావించిన నేతలు తమ దారి తాము చూసుకుంటున్నారు. జగన్ కు ఇప్పుడు బీజేపీ నేరుగా సాయం అందించే పరిస్థితుల్లో మాత్రం లేదు. అధికారంలో లేకపోవడంతో పాటు చంద్రబాబు, పవన్ కల్యాణ్ నుంచి మద్దతు పుష్కలంగా ఉండటంతో జగన్ ను పార్టీ కేంద్ర నాయకత్వం కూడా పట్టించుకోవడం మానేసిందంటున్నారు. అంతేకాకుండా జగన్ పార్టీ వల్ల బీజేపీకి పరోక్షంగా, ప్రత్యక్షంగా ఉపయోగం ఏమీ లేనందున జగన్ ను దూరం పెట్టారంటున్నారు. ఢిల్లీలో వైసీపీకి చెందిన నేతలు చేసిన సయోధ్య ప్రయత్నాలు కూడా ఫలించలేదని చెబుతున్నారు ఈ క్రమంలోనే ఈ గండం నుంచి బయటపెడేదెలా? అన్నది జగన్ కు అర్థం కాకుండా ఉంది. కీలక నేతలు వెళ్లిపోయినా క్యాడర్ లో నుంచి లీడర్లను ఎంపిక చేస్తున్నప్పటికీ వారు ఎంత వరకూ విజయం దిశగా పయనిస్తారన్నది పెద్దడౌటు. పర్చూరు నియోజకవర్గంలో గాదె కుటుంబానికి మళ్లీ టిక్కెట్ ఇవ్వడం కూడా ఇందులో భాగమేనంటున్నారు. అదే సమయంలో ఇటు గెలుపుపై అనుమానాలు, అటు కేసులు చుట్టుముడతాయన్న సమాచారంతో జగన్ కొంత ఇబ్బంది పడుతున్నారని తెలిసింది. లాబీయింగ్ చేసేందుకు కూడా జగన్ కు దారులు మూసుకుపోయాయని, ఈ తరుణంలో మరోసారి ఓటమి పాలయితే ఇక పార్టీని చాపచుట్టేయాల్సిందేనంటున్నారు. అదే జగన్ బెంగ.. అసలు భయమన్నది పార్టీ వర్గాల ద్వారా తెలుస్తున్న విషయం.

### నేవీ డే రిహార్సల్స్‌లో కమాండోలకు
# తప్పిన ప్రమాదం

**భువనేశ్వర్** భారత నౌకాదళం ఆధ్వర్యంలో ఒడిశాలోని పూరీ తీరంలో డిసెంబర్ 4న 'నేవీ డే' నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా గురువారం నేవీ డే రిహార్సల్స్‌లో పాల్గొన్న కమాండోలకు పెద్ద ప్రమాదం తప్పింది. కిందికి దిగుతుండగా కమాండోల పారాషూట్లు ఢీకొన్నాయి. పారాషూట్లు ఢీకొనడంతో సముద్రంలో కమాండోలు పడిపోయారు. వెంటనే అప్రమత్తమై నేవీ సిబ్బంది ఆ కమాండోలను రక్షించారు.

## నాలుగేళ్ల చిన్నారిపై ఆత్యాచారానికి యత్నం

**రంగారెడ్డి** ఓ కామాంధుడు నాలుగు సంవత్సరాల చిన్నారిపై లైంగికదాడికి ప్రయత్నించాడు. పాప కేకలు వేయడంతో స్థానికులు వచ్చి కాపాడారు. తరువాత యువకుడిని చితకబాదారు. మొయినాబాద్ పోలీస్ స్టేషన్లో అప్పగించారుర. నిందితుడు చిలుకూరు గ్రామానికి చెందిన యశ్వంత్గా గుర్తించారు. చిన్నారి తల్లిదండ్రులు గద్వాల్ జిల్లా థరూర్ మండలం అల్లపాడు. బతుకుదెరువుకోసం మొయినాబాద్ వచ్చింది.

# అయ్యప్ప స్వాముల బస్సు బోల్తా

**- డ్రైవర్ మృతి.. పలువురికి గాయాలు**



**హైదరాబాద్** హైదరాబాద్ పాతబస్తీ మదన్న పేట ఉప్పర్ గూడా కి చెందిన అయ్యప్ప స్వాముల బస్సు బోల్తా పడింది. ఎరుమెలి నుండి పంపా నది శబరి వెళ్తున్న గురు స్వామి రాంపాల్ యాదవ్, అభి యాదవ్, రామ్ యాదవ్, పెద్ది యాదవ్ ల అధ్వర్యంలో వెళ్తున్న అయ్యప్ప స్వాములు బస్సు పంపా నది కి 15కిలోమీటర్ల దూరం లోని ఘాట్ రోడ్డులో బోల్తా పడింది.. ఘాట్ రోడ్డ మలుపులో అదుపు తప్పి బోల్తా పడ్డ బస్సు మూడు చెట్ల పై ఒరగడం తో పెద్ద ప్రమాదం తప్పింది . బస్సులో ఉన్న 22 మంది అయ్యప్ప స్వాములు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.క్షతగాత్రులను కొట్టాయం మెడికల్ కాలేజి ఆసుపత్రికి తరలించారు తీవ్రగాయాలు పాలైన డ్రైవర్ రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. అయ్యప్ప స్వాములు అందరూ స్వల్పగాయలతో బయటపడ్డారు...

### ఏడాదిలో 1365 కోట్ల
# హుండీ ఆదాయం



**తిరుమల :** 2024 ఏడాదిలో తిరుమల శ్రీవారికి వచ్చిన హుండీ ఆదాయం వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది. శ్రీవారికి హుండీ ద్వారా రూ.1,365 కోట్ల ఆదాయం వచ్చినట్లు పేర్కొంది. మొత్తం 2.55 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని టీటీడీ ప్రకటించింది. 99 లక్షల మంది తలనీలాలు సమర్పించారని తెలిపింది. 6.30 కోట్ల మంది అన్నప్రసాదం స్వీకరించారని? మొత్తం 12.44 కోట్ల లడ్డూలు విక్రయించినట్లు పేర్కొంది.ఇక నూతన సంవత్సరం వేళ జనవరి 1, 2025వ తేదీన తిరుమల శ్రీవారి 69,630 భక్తులు దర్శించుకున్నారు. 18,965 మంది తలనీలాలను సమర్పించగా? రూ. 3.13 కోట్లు హుండీ కానుకులు వచ్చినట్లు టీటీడీ పేర్కొంది..తిరుమలలో వైకుంఠ ఏకాదశికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ సమయంలో అన్నిరకాల ప్రివిలేజ్డ్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది. వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తున్నట్లు పేర్కొంది.వైకుంఠ ద్వార దర్శనం కొరకు భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తారు. ఆన్‌లైన్‌లో దర్శనం బుక్ చేసుకున్న దాతలను రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం జనవరి 8 నుండి 11వ తేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు ఉండదు. మిగతారోజుల్లో దాతలు యథావిధిగా గదులు బుక్ చేసుకోవచ్చు.జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేస్తారు. తదుపరి రోజులకు (13 నుండి 19వ తేదీ వరకు) ఏ రోజుకారోజు ముందు రోజు భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో టోకెన్లు జారీ చేస్తారు. దర్శన టోకెన్లు గల భక్తులను మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతించడం జరుగుతుంది. చంటిపిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బంది తదితర ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు చేయడమైనది.భక్తుల అధిక రద్దీ దృష్ట్యా ఈ 10 రోజులలో వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు, అయితే ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా వస్తే వారికి మాత్రం శ్రీవారి దర్శనం కల్పించడం జరుగుతుంది. జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది. జనవరి 10న వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు. జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు.

**కిటకిటలాడుతున్న కొండ:** తిరుమలలో భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. శుక్రవారం కావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. జనవరి 1వ తేదీ నుంచి తిరుమలలో భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంది. కొత్త ఏడాది ఏడుకొండలవాడిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరుతున్నారు. అదే సమయంలో దర్శన సమయం కూడా ఆలస్యమవుతుంది. కంపార్ట్ మెంట్ లలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. ఇక ఈ నెల 10వ తేదీ నుంచి వైకుంఠ ద్వార దర్శనాలు ఉండటంతో తిరుమల రద్దీ మరింత ఎక్కువగా ఉంది. ఇప్పటికే లక్షల్లో టిక్కెట్లు అమ్ముడుపోయాయి. వైకుంఠం ద్వార దర్శనం ఈ నెల 10వ తేదీ నుంచి 19వ తేదీ వరకూ ఉంటుంది. ఉత్తర ద్వార దర్శనం నుంచి స్వామి వీక్షించేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు తిరుమలకు చేరుకుంటారని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అంచనా వేస్తున్నారు. ఆ మేరకు ఇప్పటి నుంచే దానికి సంబంధించిన ఏర్పాట్లను చేస్తున్నారు. రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో వీఐపీ బ్రేక్ దర్శనాలను కూడా తగ్గించేందుకు టీటీడీ సిద్ధమయింది. సిఫార్సు లేఖలను కూడా ఈ సమయంలో పెద్దగా అనుమతించబోరని అంటున్నారు. ఇప్పటికే టిక్కెట్లు హాట్ కేకుల్లా అమ్ముడు పోయాయి. మరొకవైపు ఇంకో లక్ష టిక్కెట్లను తిరుమల, తిరుపతిలో కౌంటర్లు ఏర్పాటు చేసి విక్రయించడానికి టీటీడీ సిద్ధమవుతుంది. వైకుంఠ ద్వార దర్శనం చేసుకోలేని భక్తులు ముందుగానే వచ్చి తిరుమల ఏడుకొండల వాడిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు.

## ఎర్రచందనం దొంగల ఆటకట్టించిన పోలీసులు

**తిరుపతి :** పుష్ప సినిమా ఫీవర్ ఏమో కానీ, ఇటీవల పుష్పాల ఆట కట్టించేందుకు పోలీసులు మాత్రం, సినిమాలోని పోలీస్ ఆఫీసర్ పాత్ర షేకావత్ కంటే వేగంగా పావులు కదుపుతున్నారు. దీనితో పుష్పలు ఇట్టే పోలీసులకు చిక్కుతున్నారని చెప్పవచ్చు.

శ్రీ శ్రీనివాసుడు వెలసిన తిరుమల నుండి ఎర్రచందనం దుంగలను రవాణా చేస్తూ, పలువురు స్మగ్లర్లు టీటీడీ విజిలెన్స్ అధికారులకు గురువారం పట్టుబడ్డారు.శేషాచలం అడవుల్లో నుండి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న ముఠాను అటవీ శాఖ, టీటీడీ విజిలెన్స్ అధికారులు మాటు వేసి పట్టుకున్నారు. తిరుమల నుండి ఎర్రచందనం అక్రమ రవాణా సాగుతుందని టీటీడీ విజిలెన్స్ అధికారులకు సమాచారం అందింది. దీనితో పక్కా ప్రణాళిక రచించి అటవీ అధికారులు, స్మగ్లర్ల ఆట కట్టించారు.కారులో అక్రమంగా ఎర్రచందనం రవాణా అవుతున్నట్లు సమాచారం అందుకొని, వాహన తనిఖీల నిమిత్తం కారును శిలా తోరణము సమీపంలో నిలిపివేశారు. కారును తనిఖీ చేయగా, వెనుక సీటులో గ్రేడ్-ఏ కు చెందిన ఎర్రచందనం దుంగలు పోలీసులకు కారులో కంటపడ్డాయి. ఓవైపు తనిఖీలు జరుగుతుండగా, మరోవైపు కారు డ్రైవర్ తప్పించుకునే ప్రయత్నం చేశాడు.గమనించిన సిబ్బంది వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని, కారును సీజ్ చేసినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. పవిత్రమైన తిరుమల నుండి ఎర్రచందనం అక్రమ రవాణా సాగుతున్నట్లు సమాచారం అందుకున్న అధికారులు పక్కా ప్రణాళికతో స్మగ్లర్ల ఆట కట్టించారు. అయితే స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగల విలువ తెలియాల్సి ఉంది

## పెట్టుబడుల కోసం చంద్రబాబు వర్సెస్ రేవంత్

**హైదరాబాద్ :** రాష్ట్రాలకు పెట్టుబడులను ఆకర్షించడం ముఖ్యమంత్రుల విధి. ఈ విషయంలో తెలుగు రాష్ట్రాల సీఎంల మధ్య గట్టి ఫైట్ నడిచే అవకాశం ఉంది. ఇందుకు ప్రపంచ పెట్టుబడుల సదస్సు వేదిక కానుంది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సహృద్భావ వాతావరణం కొనసాగుతోంది. పరస్పర రాజకీయ విరుద్ధ ప్రభుత్వాలు ఉన్నా సఖ్యత మాత్రం కొనసాగుతోంది. రాష్ట్ర విభజన తరువాత సానుకూల వాతావరణం ఏర్పడింది. గత ఐదేళ్ల కిందట ఏపీలో జగన్, తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వాలు నడిచాయి. వారి మధ్య స్నేహం రాజకీయాల వరకే పరిమితం అయ్యింది కానీ.. రాష్ట్రాల ప్రయోజనాలకు ఎంత మాత్రం ఉపయోగపడలేదన్న కామెంట్స్ ఉన్నాయి. అయితే తాజాగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఏపీలో టిడిపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నాయి.

అయినా సరే రెండు రాష్ట్రాల మధ్య మంచి వాతావరణమే నడుస్తోంది. దానికి కారణం చంద్రబాబు, ఆయన ఒకప్పటి సన్నిహితుడు రేవంత్ రెడ్డితెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఓ రెండుసార్లు కలిశారు. కలిసి మాట్లాడుకున్నారు. ఇప్పుడు మరోసారి విదేశీ గడ్డపై కలవనున్నారు. ప్రపంచ పెట్టుబడుల సదస్సులో ఎదురెదురు పడనున్నారు. ఈనెల 20 నుంచి ఐదు రోజుల పాటు స్విట్జర్లాండ్ లోని దావోస్ నగరంలో ప్రపంచ స్థాయి పెట్టుబడుల సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వెళ్ళనున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 15 నుంచి విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. అక్కడ క్రీడా ప్రాంగణాలను పరిశీలించనున్నారు. ఆస్ట్రేలియాలోని క్వీన్స్ ల్యాండ్ యూనివర్సిటీ ని కూడా సందర్శించనున్నారు.

అక్కడి నుంచి అటు దావోస్ సదస్సుకు రానున్నారు.ఏపీ సీఎం చంద్రబాబు సైతం తన మంత్రివర్గ సహచరులతో వెళ్ళనున్నారు. ఏపీకి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా చంద్రబాబు దావోస్ పర్యటన కొనసాగనుంది. దీంతో ఇద్దరి నేతల సామర్థ్యం తేలిపోనుంది. ఏపీకి ఎక్కువగా పెట్టుబడులు వస్తాయా? తెలంగాణ తనుకు పోతుందా? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. గత ఏడాది జనవరిలో జరిగిన పెట్టుబడుల సదస్సులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. 40 వేల కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు సాధించారు. అదే సమయంలో ఏపీ నుంచి ఎటువంటి ప్రభావం లేకుండా పోయింది. మొన్నటి ఎన్నికల్లో వైసిపి ఓటమికి అది కూడా కారణం. దీంతో చంద్రబాబు రేవంత్ కి మించి పెట్టుబడులు తెస్తారా? ఆ పరిస్థితి ఉందా? అన్నది హాట్ టాపిక్ అవుతోంది.

# ఉత్తరాంధ్రపై జనసేనాని గురి

**విశాఖపట్టణం :** ఉత్తరాంధ్రలో ఏజెన్సీ ప్రాంతం.. ఆ పార్టీకి కంచుకోట. ఎన్నికలు ఏవైనా.. అభ్యర్థి బరిలో ఉంటే చాలు.. గెలుపు వాళ్ల ముంగిట్లో ఉంటుందంటే అతిశయోక్తి కాదేమో. ఇక్కడ వరకూ ఓకే. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచినా.. ఆ నేతకు. ఆనందం లేదట. పార్టీ నాయకులతో పాటు శ్రేణుల నుంచి సపోర్టు లేక ఇబ్బంది పడుతున్నారట. దీంతో ఇప్పుడు సీన్ అంతా.. ఎమ్మెల్యే వర్సెస్ మాజీ ఎమ్మెల్యేగా మారిపోయిందనే టాక్ నడుస్తోంది. ఇంట గెలిచినా.. రచ్చ గెలవలేక పోతున్న ఆ ఎమ్మెల్యే ఎవరు.. ఎందుకు వివాదాల్లో చిక్కుకున్నారు. వాచ్ దిస్ స్టోరీ..ఉత్తరాంధ్రలో.. ముఖ్యంగా ఉమ్మడి విశాఖ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో పాడేరు నియోజకవర్గం కీలకమైంది. ఆ ప్రాంతాన్ని వైసీపీ.. తన కంచుకోటలా భావిస్తుందట. 2014 నుంచి 2024 వరకూ జరిగిన ఎన్నికల్లో జగన్ వెంటే ఆ ప్రాంత ఓటర్లు ఉన్నట్లు.. అభ్యర్థుల గెలుపు చూస్తే అర్థం అవుతోంది. ఏజెన్సీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఎవరనేది అనవసరం.. వైసీపీ పార్టీ నుంచి బరిలో నిలిస్తే కచ్చితంగా గెలిచి తీరుతారనే టాక్ ఉంది. అలాంటి గెలుపు సునాయాసంగా ఏజెన్సీ నియోజకవర్గాల్లో వస్తుండగా.. పదేళ్లుగా ప్రతి ఎన్నికల్లోను వైసీపీ నుంచి సీటు దక్కించుకోవడానికి ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపిస్తున్నారు. అలాంటి ఏజెన్సీ నియోజకవర్గాల్లోని.. వైసీపీ నాయకుల్లో ఒకరిపై ఒకరికి పడక వర్గ పోరు మొదలైందట.అల్లూరి సీతారామరాజుజిల్లా పాడేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వర్సెస్ మాజీ ఎమ్మెల్యేల మధ్యవర్గ పోరు మొదలైందట. 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు వైసీపీ నుంచి పోటీ చేసిన అభ్యర్థులు విజయం సాధించడంతో.. ఈ నియోజకవర్గంపై వైసీపీ అధినేత జగన్‌కు ప్రత్యేకమైన అభిమానం ఉందట. 2024 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కూటమి గాలి వీచినా.. పాడేరు నియోజకవర్గంలో మాత్రం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు.. టీడీపీ అభ్యర్థి గిడ్డి ఈశ్వరిపై ఘనవిజయం సాధించారు.సిట్టింగ్ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని కాదని.. మత్స్యరాస విశ్వేశ్వర రాజుని వైసీపీ అభ్యర్థిగా జగన్ ప్రకటించడం.. ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యే అవ్వడం చకచకా జరిగిపోయాయి. ఇక్కడవరకూ ఓకే . అధికారంలో కూటమి ప్రభుత్వం ఉండటం.. నియోజకవర్గ అభివృద్ధి పనులు జరిగే అవకాశం లేకపోవడం?విశ్వేశ్వర రాజుకు కొంత ఇబ్బందికరంగా మారిందట. నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని ఆరు నెలల నుంచి కూటమికి చెందిన టీడీపీ నాయకులు విమర్శలు చేస్తూ విశ్వేశ్వర రాజును టార్గెట్ చేస్తున్నట్లు టాక్ నడుస్తోంది.పాడేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు అధికార పార్టీ నాయకుల నుంచి.. ఏ స్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయో.. అదే స్థాయిలో వైసీపీ నాయకులు నుంచి కూడా వర్గ పోరు మొదలైందట. ప్రస్తుతం పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజును.. అల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా వైసీపీ అధిష్టానం నియమించింది. మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి.. రాష్ట్ర ఎస్టీ విభాగంలో కీలకపదవితో పాటు ఉమ్మడి విశాఖ జిల్లా సోషల్ మీడియా టాస్క్ ఫోర్స్ టీం సభ్యురాలుగా ప్రకటించింది.ఆ పదవులు కేటాయింపు జరిగిన రోజు నుంచి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే వర్గాల మధ్య వర్గ పోరు మొదలైనట్లు ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా వైసీపీ పిలుపునిచ్చిన పార్టీ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వర్గీయులు పాల్గొంటున్నా.. కార్యక్రమాలు పూర్తైన తర్వాత నెగిటివ్ ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు.. తన సన్నిహితుల దగ్గర చెప్పుకుంటున్నట్లు సమాచారం.అధికార పార్టీ ఇబ్బందులకు గురి చేస్తుంటే.. ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి సర్ది చెప్పుకునే అవకాశం ఉంటుంది. కానీ..సొంత పార్టీలోని వైసీపీ నాయకులే.. ఎమ్మెల్యేను టార్గెట్ చేసుకుని సోషల్ మీడియాలో వ్యతిరేక ప్రచారం చేస్తుండడం, వైసీపీ అధిష్టానం నిర్ణయంతో? అసెంబ్లీకి ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు వెళ్లకపోవడం ఇబ్బందికరంగా మారిందట. వైసీపీకి కంచుకోట లాంటి పాడేరు నియోజకవర్గంలో.. రోజురోజుకీ పెరుగుతున్న వర్గ విభేదాలతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఎమ్మెల్యే ఉన్నట్లు తెలుస్తోంది.తనపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారాన్ని వైసీపీ అధ్యక్షుడు జగన్ దృష్టికి విశ్వేశ్వరరాజు తీసుకెళ్లారట. మరోవైపు.. నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలను.. విశ్వేశ్వర రాజు పట్టించుకోవడంలేదని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కూడా ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో కంచుకోట లాంటి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేల మధ్య జరుగుతున్న వర్గపోరును? ఇక్కడితో ఆపివేయాలని జగన్ హెచ్చరించినట్లు సమాచారం.అధికారం కోల్పోయిన ఆరు నెలల్లోనే రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నుంచి అనేకమంది పార్టీ మారిపోతున్న నేపథ్యంలో పాడేరుపై దృష్టి సారించాలని జగన్ తీవ్రయత్నాలు చేస్తున్నారు. బలమైన నియోజకవర్గంగా ఉన్న పాడేరులో అంతర్గత సమస్యలపై ఫోకస్ చేయకుంటే.. భారీ నష్టం జరిగే అవకాశం ఉందని గమనించిన వైసీపీ అధినేత.. దిద్దుబాటు చర్యలో పడినట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో 11 సీట్లకే పరిమితం అయిన నేపథ్యంలో పాడేరు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే, నియోజకవర్గంలో ఉన్న క్యాడర్‌ను కాపాడుకోకపోతే భవిష్యత్తులో పార్టీకి మనుగడ కూడా కష్టమనే భావనలో అధిష్టానం ఉందట. ఇప్పటికే జనసేనాని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ఏజెన్సీ నియోజకవర్గాలపై దృష్టి పెట్టిన నేపథ్యంలో వర్గపోరులతో వైసీపీ నాయకులు సతమతం అవుతుంటే.. భవిష్యత్ ఎన్నికల్లో ఏజెన్సీ ప్రాంత నియోజకవర్గాల్లో వైసీపీ పట్టుకోల్పోయే అవకాశం ఉందని రాజకీయ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## అనకాపల్లి, ఆనందపురం రోడ్లకు లైన్ క్లియర్

**విశాఖపట్టణం :** వైజాగ్ వాసులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. ఎన్నో ఏళ్లుగా వైజాగ్ వాసుల ఎదురు చూపులకు నేటి ప్రకటనతో తెరపడింది. విశాఖపట్నం జిల్లాలోని ఔఊ-516అలో అనకాపల్లి ? ఆనందపురం ఔఊ-16 కారిడార్‌ను షీలానగర్ జంక్షన్‌కు కలుపుతూ రహదారిని అభివృద్ధి చేసేందుకు కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ప్రకటన విడుదల చేశారు.విశాఖపట్నం జిల్లాలోని ఔఊ-516అలో అనకాపల్లి ? ఆనందపురం ఔఊ-16 కారిడార్ ఉంది. ఈ రహదారిలో నిరంతరం వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. అయితే దగ్గరలోని షీలానగర్ జంక్షన్‌కు 6 లైన్ల రహదారిని విస్తృత పరచాలని ఎప్పటి నుండో డిమాండ్ వినిపిస్తోంది. ఈ రహదారిని అభివృద్ధి పరచడం ద్వార, వైజాగ్ పోర్టుకు వెళ్లే వాహనాలు అతి త్వరగా తమ గమ్యానికి చేరుకుంటాయి. ఈ విషయాన్ని ఏపీ ప్రభుత్వం, కేంద్రం దృష్టికి తీసుకెళ్లింది. దీనితో తాజాగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ప్రకటన జారీ చేశారు.విశాఖపట్నం పరిధిలోని అనకాపల్లి ? ఆనందపురం ఔఊ-16 కారిడార్‌ను షీలానగర్ జంక్షన్‌కు కలుపుతూ 6 లైన్ల హైవే నిర్మాణం కోసం ?963.93 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. 12.66 కి.మీ విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్ట్ సబ్బవరం గ్రామానికి తూర్పు వైపున ప్రారంభమై షీలానగర్ జంక్షన్‌లోని ప్రస్తుత పోర్టు రోడ్డులో గెయిల్ కార్యాలయం దగ్గర ముగుస్తుందన్నారు. ఈ రహదారి అభివృద్ధి చేయడం ద్వార, ట్రాఫిక్ అంతరాయాలను అధిగమించడం సాధ్యమవుతుందన్నారు. షీలానగర్ ? ఆనందపురం ట్రాఫిక్‌ను వేరు చేయడం ద్వారా విశాఖపట్నం పోర్టుకు కనెక్టివిటీ గణనీయంగా పెంచుతుందని గడ్కరి అన్నారు.ఈ ప్రకటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి గడ్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పీఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబుల దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, ఏపీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఏపీ విశేషమైన పురోగతిని సాధిస్తోందని పవన్ అభిప్రాయపడ్డారు. తాజాగా రహదారిని విస్తరించడం ద్వార, వైజాగ్ వాసుల కల నెరవేరిందని పవన్ ట్వీట్ చేశారు.

### అమరావతి
# మెట్రో రోడ్ మ్యాప్ రెడీ

**విజయవాడ :** విజయవాడ- అమరావతి మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి.. మెట్రో స్టేషన్ల స్థలాలను ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్.. ఖరారు చేసింది. ఫేజ్-1 కింద మొత్తం 38.4 కిలోమీటర్ల మేర మెట్రో అందుబాటులోకి రానుంది. కారిడార్- 1ఏలో గన్నవరం నుంచి పీఎన్బీఎస్ ఉంటుంది. దీంట్లో 22 స్టేషన్లు ఉండనున్నాయి. కారిడార్-2 బీలో పెనమలూరు నుంచి పీఎన్బీఎస్ వరకు 11 స్టేషన్లు ఉండనున్నాయి.కారిడార్- 1ఏ గన్నవరం నుండి పీఎన్‌బీఎస్ వరకు ఉంటుంది. దీంట్లో గన్నవరం బస్టాండ్, యోగాశ్రమం, విమానాశ్రయం, కేసరపల్లె, వేల్పూరు, గూడవలి, శ్రీ చైతన్య కళాశాల, నిడమనూరు రైల్వేస్టేషన్, ఎనికెపాడు, ఎంబిటి సెంటర్, ప్రసాదంపాడు.

రామవరప్పాడు రింగ్, గుణదల, పడవలరేవు, సీతారామపురం ఎస్.సి. బీసెంట్ రోడ్, రైల్వే స్టేషన్ తూర్పు, రైల్వే స్టేషన్ సౌత్ స్టేషన్లు ఉండనున్నాయికారిడార్-2 బీ పీఎన్‌బీఎస్ నుండి పెనమలూరు వరకు ఉంటుంది. దీంట్లో పీఎన్‌బీఎస్, విక్టోరియా జూబ్లీ మ్యూజియం, మున్సిపల్ స్టేడియం, టిక్కిల్ రోడ్, బెంజ్ సర్కిల్, ఆటో నగర్, అశోక్ నగర్, కృష్ణ నగర్, కానూరు సెంటర్, తాడిగడప, పోరంకితో సహా 11 స్టేషన్లు ఉన్నాయి. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి మొదటి దశ డీపీఆర్‌ను ప్రభుత్వం ఇటీవల ఆమోదించింది.మొదటి దశలో.. 1ఏ కారిడార్‌లో భాగంగా.. గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్ వరకు నిర్మాణం చేపట్టనున్నారు. 1బీలో భాగంగా.. పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు నిర్మాణం చేపట్టనున్నారు. మొత్తం దూరం 38.40 కిలోమీటర్లు ఉంటుంది.

దీనికి అంచనా వ్యయం రూ.11,009 కోట్లు ఉంది. ఇందులో భూసేకరణ ఖర్చు రూ.1,152 కోట్లు. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించనుంది. రెండో దశలో పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి.. రిజర్వాయర్ స్టేషన్ వరకు నిర్మాణం చేపట్టనున్నారు. మొత్తం దూరం 27.75 కిలోమీటర్లు ఉంటుంది. అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్‌ను ట్రాక్‌లో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 2024-25 వార్షిక బడ్జెట్‌లో ఆ సంస్థకు రూ.50 కోట్లు కేటాయించింది. భూ సేకరణ పనులకు ఈ నిధులు వినియోగించనున్నారు. కూటమి ప్రభుత్వం విజయవాడ, విశాఖలో మెట్రో రైల్ ప్రాజెక్టులకు అయ్యే మొత్తం ఖర్చును దశల వారీగా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది. చంద్రబాబు ప్రధాని మోదీకి లేఖ రాసి మెట్రో ప్రాజెక్టులకు సహకరించాలని కోరారు.



# మగాళ్లు శృంగారం చేయకండి

**- చిన్మయి శ్రీపాద**

చిన్మయి శ్రీపాద.. ఈ పేరు అంటేనే కొంతమందికి హడల్, మరికొందరికి కోపం, చిరాకు ఇంకొందరికి ప్రేమ, అభిమానం. ఈ అభిప్రాయాలన్ని కేవలం ఆమె కళ సృజనాత్మకత గురించి మాత్రమే కాదు. ఆమె తనకంటూ ఒక అభిప్రాయం, స్టాండ్, పర్సనాలిటీని క్రియేట్ చేసుకున్నాక చాలా మందికి కంటి మీద నిద్ర లేకుండా చేస్తోంది. బహిరంగంగాను, సోషల్ మీడియా ద్వారాను ఆమె సొసైటీలో మహిళలు పేస్ చేస్తున్న సమస్యలపై పోరాటం చేస్తుంటుంది. తాజాగా ఓ నెటిజన్ చేసిన ట్వీట్ కి దిమ్మదిరిగిపోయే కౌంటర్ ఇచ్చి మరోసారి వార్తల్లో నిలిచింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. 2024 సంవత్సరం పూర్తికావడంతో చాలా సంస్థలు వాళ్ళ సేల్స్, అచీవ్ మెంట్స్ తదితర అంశాలని షేర్ చేశాయి. ఈ నేపథ్యంలోనే.. ప్రముఖ హెూమ్ డెలివరీ గ్రోసరీస్ సంస్థ బ్లింక్ ఇట్ సీఈఓ ఒక్క రోజులోనే తమ యాప్ ద్వారా లక్షకు పైగా కండోమ్స్ సేల్ చేసినట్లు ట్వీట్ చేశారు. ఈ క్రమంలోనే ఓ నెటిజెన్.. ఇలా అయితే వర్జిన్ అమ్మాయిలు భార్యలుగా దొరకడం కష్టమే.. అంటూ ట్వీట్ చేశాడు. దీనికి చిన్మయి స్పందిస్తూ.. "మగాళ్లు పెళ్ళికి ముందు అమ్మాయిలతో శృంగారం చేయడం ఆపండి. మీ అన్నదమ్ముల్ని, ఫ్రెండ్స్ ని పెళ్లి అయ్యేదాకా అలాంటి పని చేయొద్దని చెప్పండి" అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. దీంతో ఈ వార్త తెగ వైరల్ అవుతోంది. మీటూ మూవ్‌మెంట్‌లో భాగంగా ప్రముఖ తమిళ గేయ రచయిత వైరముత్తు, పలువురు ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులపై ఆమె సంచలన కామెంట్స్ చేశారు. ఎందరో మహిళలలకు ఆమె అండగా నిలుస్తూ పోరాటం చేస్తున్నారు.

## కోటి రూపాయలు ఇస్తాను.. కానీ పుస్తకాలు ఇవ్వను : పవన్‌కళ్యాణ్



విజయవాడలోని ఇందిరాగాంధీ మైదానంలో 35వ బుక్ ఫెస్టివల్ ప్రారంభమయిన విషయం తెలిసిందే. ఈ బుక్ ఫెస్టివల్‌ను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జనవరి 2న సాయంత్రం లాంఛనంగా ప్రారంభించారు. 234 స్టాళ్లతో అనేకమంది ప్రచురణకర్తలు ఈ మహెూత్సవంలో పాల్గొననున్నారు. సాహితీ నవజీవన్ బుక్ లింక్స్ అధినేత పిడికిలి రామకోటేశ్వరరావు పేరును ఈ బుక్ ఫెస్టివల్ ప్రాంగణానికి పెట్టారు. ప్రధాన సాహితీవేదికకు ఈనాడు అధినేత దివంగత రామోజీరావు పేరు పెట్టారు. విద్యార్థుల కార్యక్రమాలు జరిగే ప్రతిభా వేదికకు దివంగత పారిశ్రామిక వేత్త రతన్ టాటాపేరు పెట్టారు. ఈ పుస్తక మహెూత్సవం 2వ తేదీనుంచి 12వ తేదీ వరకు జరుగనున్నాయి. అయితే ఈ బుక్ ఫెస్టివల్‌లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కోటి రూపాయలు అయిన ఇవ్వడానికి వెనుకాడను కానీ నా దగ్గర పుస్తకాలు ఉన్న ఇవ్వడానికి ఆలోచిస్తాను. పుస్తకాన్ని ఇవ్వాలి అంటే నా సంపదను ఇచ్చినట్లే అని నాకు అనిపిస్తుంది. కర్ణుడు కవచ కుండలాలను కోసేస్తే ఎలా బాధ పడుతాడో తెలీదు కానీ.. నా పుస్తకం ఇవ్వాలంటే కింద, మీద పడిపోతాను అంత మమకారం పుస్తకాలు అంటే అని పవన్ చెప్పుకోచ్చాడు. పుస్తక పఠనం లేకపోతే నేను ఏలా ఉండేవాడినో అనిపిస్తది. నేను ఇంటర్ కూడా ఎందుకు ఆపేశాను అంటే నేను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో, క్లాస్ రూంలో లేదు అందుకే ఇంటర్ ఆపేశాను. రవీంద్రనాథ్ ఠాగూర్ స్కూలుకి వెళ్లకుండా ఇంట్లోనే కూర్చొని చదువుకున్నాడు.. నేను ఠాగూర్ గారి ప్రేరణతో ఆయన లాగే చెట్లు, మొక్కలు చూస్తూ పుస్తకాలు పెట్టుకొని ఉండిపోయాను అంటూ పవన్ కళ్యాణ్ చెప్పుకోచ్చాడు.



# నాన్న అలా అంటాడనుకోలేదు : కీర్తిసురేష్

హీరోయిన్ కీర్తి సురేశ్ ఇటీవల తన చిరకాల మిత్రుడు ఆంటోనిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో వీరిద్దరి పెళ్లి జరిగింది. 15 ఏళ్ల ప్రేమకథను రోజుకో ఎపిసోడ్‌లాగా కీర్తి పంచుకుంటున్నారు. బేబీజాన్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి విశేషాలను పంచుకున్నారు. ముఖ్యంగా క్రిస్టియన్ పద్ధతి గురించి మాట్లాడుతూ.. ఆంటోనీ కుటుంబ ఆచారాలకు అనుగుణంగా ఆ సంప్రదాయం లో పెళ్లి చేసుకున్నామన్నారు. "క్రిస్టియన్ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాక మా నాన్నతో మాట్లాడాను. 'నాన్నా.. ఈ సంప్రదాయం ప్రకారం వధువును ఆమె తండ్రి పెళ్లి వేదిక పైకి తీసుకురావాలి. నా కోసం మీరు కూడా ఆ విధంగా చేస్తారా?' అని అడిగా. 'తప్పకుండా చేస్తాను. మనం రెండు సంప్రదాయాల్లో వివాహం జరుపుతున్నాం. కాబట్టి నేను కూడా ఆ పద్ధతులు పాటిస్తాను' అని ఆయన బదులిచ్చారు. ఆ మాట నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది. నేను చెప్పిన దానికి ఆయన అంగీకరిస్తారని అసలు ఊహించలేదు. కానీ ఆయన నా కోసం ఆ విధంగా చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది" అని కీర్తి సురేశ్ తెలిపారు. ఇటీవల బేబీజాన్ ఈవెంట్‌కు వెళ్లిన ఆమె పసుపుతాడు (మంగళసూత్రం)తో హాజరు కావడంపై ఆమె స్పందించారు. "దక్షిణాదిలో ఒక సంప్రదాయం ఉంది. పెళ్లి సమయంలో వధువు మెడలో వరుడు పసుపుతాడు కడతాడు. దానిని మేమెంతో పవిత్రంగా భావిస్తాం. పెళ్లైన కొన్ని రోజులకు ఒక మంచి ముహూర్తం చూసి మంగళ సూత్రాలను బంగారు చైన్‌లోకి మార్చుకుంటాం.

జనవరి చివరివరకూ మంచి రోజులు లేవు. అప్పటివరకూ నేను ఎక్కడికి వెళ్లినా పసుపు తాడు తో కనిపిస్తాను" అని తెలిపారు. ఆంటోనీ, కీర్తి 15 ఏళ్లగా ప్రేమలో ఉన్నారు. కీర్తి కంటే అతను ఏడేళ్ల పెద్దవాడు. అందరిలాగే రిలేషన్‌లో ఉన్నప్పుడు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నామని కీర్తి చెప్పారు. కొవిడ్ సమయంలో కలిసి ఉన్నామని, 2022లో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నామని కీర్తి అన్నారు. పెద్దల అంగీకారంతో ఈ జంట డిసెంబర్‌లో వివాహబంధంలోకి అడుగుపెట్టింది. కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో గోవాలో పెళ్లి జరిగింది.

# డిఫరెంట్ అవతారాల్లో రాంచరణ్ : డైరెక్టర్ శంకర్



గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్న ఈ మూవీ జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా గేమ్ ఛేంజర్ ట్రైలర్‌ను లాంచ్ చేయగా నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో దూసుకెళ్తోంది. కాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో శంకర్ మాట్లాడిన మాటలు అందరిలో క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఇది అంటున్నారు.. కాదు.. రామ నవమి అని అన్నాడు శంకర్. అందరూ సంక్రాంతి ముందుందని అనుకుంటున్నారు. కానీ అది రామ్ నవమి కాబోతోందంటూ సినిమా ఎలా ఉండబోతుందో శంకర్ హింట్ ఇచ్చేశాడు. ఈవెంట్‌లో శంకర్ మాట్లాడుతూ.. సినిమాలో రాంచరణ్ అద్భుతంగా నటించాడు. సినిమాలో మీరు స్టార్‌ను కాదు.. పాత్రను మాత్రమే చూస్తారు. రాంచరణ్ స్క్రీన్ ప్రెజెన్స్ కోసమే జనాలు థియేటర్లకు వస్తారని భావిస్తున్నాను. చరణ్ ప్రతీ ఫ్రేమ్‌లోనూ అద్భుతంగా కనిపిస్తున్నాడు. రాంచరణ్ డిఫరెంట్ అవతారాల్లో కనిపించనున్నాడు. గేమ్‌ఛేంజర్‌లో ఐఎఎస్ పాత్ర కోసం గడ్డం లేని చిన్న హెయిర్‌స్టైల్‌ని కోరుకున్నాము. నేను అడిగిన ప్రతీ విషయాన్ని చేయడానికి చరణ్ ఒప్పుకున్నాడు. ఇక అప్పన్న పాత్ర గేమ్ ఛేంజర్‌కు గుండెకాయలాంటిది. సినిమా అంతా ఆంధ్రా సంస్కృతి ఉండేలా చూసుకున్నాం. ఆంధ్రా సంస్కృతిని తెరపైకి తీసుకురావడంలో ఆర్ట్ డైరెక్షన్ టీమ్ అద్భుతంగా పని చేసింది. రేసీ స్క్రీన్‌ప్లేతో ఈ సినిమా ఉంటుందని చెప్పుకొచ్చాడు. కడుపునిండా వంద ముద్దలు తిన్న ఏనుగు ఒక ముద్ద వదిలిపెడితే పెద్దగా దానికొచ్చే నష్టమేం లేదు. కానీ అది లక్ష చీమలకు ఆహారం నేను మిమ్మల్ని అడిగేది కూడా కేవలం ఆ ఒక్క ముద్ద మాత్రమే.. మా పార్టీ సేవ చేయడానికే కానీ సంపాదించడానికి కాదంటూ ట్రైలర్‌లో వచ్చే డైలాగ్స్ అందరినీ ఆలోచింపజేసేలా సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి.

# మా నాన్న వల్ల నరకం చూశా: ఖుష్బూ



తన తండ్రి లైంగికంగా వేధించాడని ఎన్నో సందర్భాల్లో చెప్పుకొచ్చారు నటి జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ. తాజాగా ఇదే విషయంపై మరోసారి ఘాటుగా స్పందించారు. తండ్రి వల్ల తన కుటుంబంలో ఎన్నో సమస్యలు చూసిందని అన్నారు. "చిన్నతనంలోనే నేను లైంగిక దాడిని ఎదుర్కొన్నా. నా తండ్రే నాపై ఈ దారుణానికి పాల్పడ్డాడు. నా తల్లి, సోదరులను చిత్రహింసలు పెట్టేవాడు. బెల్టు, చెప్పులు, కర్ర.. ఇలా చేతికి ఏది దొరికితే దానితో కొట్టేవాడు. అమ్మను మరీ దారుణంగా హింసించేవాడు. ఆమె తలను గోడకు కొట్టేవాడు. చిన్నతనంలోనే నేను ఇలాంటి దారుణమైన వేధింపులు చూశా. నాపై జరుగుతున్న దాడి గురించి బయటకు చెబితే వాళ్లను ఇంకెంత నరకయాతనకు గురి చేస్తాడోనని భయపడేదాన్ని.. అందుకే మొదట్లో ఏమీ మాట్లాడలేక ఎన్నో దారుణాలు భరించా. చెన్నైకు వచ్చి నా కాళ్లపై నేను నిలబడిన తర్వాత నాలో ఆత్మస్థైర్యం పెరిగింది. అ తర్వాతే ఆయనకు ఎదురు తిరగడం మొదలుపెట్టాను. దాన్ని ఆయన తట్టుకోలేకపోయాడు. షూట్‌కు వచ్చి అందరిముందు నన్ను బాగా కొట్టేవాడు. ఉబిన్ అనే ఒక హెయిర్‌డ్రెస్సర్ నాకెంతో సాయం చేసింది.

నాతో ఆయన ప్రవర్తన సరిగ్గా లేదని ఆమె గుర్తించింది. ఆమె నాకు ధైర్యం చెప్పింది. అలా మొదటిసారి 14 ఏళ్ల వయసు ఉన్నప్పుడు లైంగిక వేధింపులు గురించి బయటకు వచ్చి మాట్లాడా. ఆ తర్వాత ఆయన మమ్మల్ని వదిలేసి వెళ్లిపోయాడు. ఎక్కడికి వెళ్లాడో మాకు తెలియదు. నేను కనుక్కోవాలనుకోలేదు. ఆ తర్వాత ఎప్పుడూ ఆయన్ని కలవలేదు. గతేడాది ఆయన మరణించాడని తెలిసినవాళ్లు చెప్పారు" అని ఖుష్బూ అన్నారు.




# ఏడాదిలోనే మహేష్‌బాబు సినిమా

రాజమౌళితో సినిమా అంటే ఎంత పెద్ద స్టార్ అయినా సై అనాల్సిందే. ఆ కాంబినేషన్ ఫ్యాన్స్‌కు పండగ. అయితే హీరో మాత్రం మినిమం మూడేళు మరో పని లేకుండా లాక్ అయిపోవాల్సిందే. జక్కన్నతో సినిమా అంటే మరో మూడేళ్లు అభిమాన హీరో తెరపై కనిపించడనే భయం అభిమానులకు ఉంటుంది. రాజమౌళితో సినిమా ఫిక్సయితే, మినిమం మూడు నాలుగేళ్లు ఆ సినిమాకే అంకితం అయిపోవాలి. పండగలకు, ఇతర సెలబ్రేషన్‌లకు ఫస్ట్ లుక్, టీజర్, గ్లింప్స్ అంటూ ఏ హడావిడి ఉండదు.

హీరోలు కూడా జక్కన్నక కండీషన్స్‌కు రెడీ అయిపోతారు. ప్రస్తుతం మహేష్ బాబు రాజమౌళితో ఓ సినిమా చేస్తున్నాడు. ఇది సూపర్‌స్టార్ ఫ్యాన్స్ అందరికీ సంబరమే. ఇప్పుడు మూడేళ్లు మహేశ్ జక్కన్న కాంపౌండ్‌లో లాక్ అయిపోయాడనే భయం వాళ్లలో ఉంటుంది. అయితే తాజాగా రామ్ చరణ్ మాటలు మహేష్ అభిమానుల చెవుల్లో అమృతం నింపినట్లయింది. 'అన్నీ అనుకొన్నట్టు కుదిరితే.. ఏడాదిన్నరలో మహేష్ సినిమా వచ్చేస్తుంది' అంటూ 'గేమ్ ఛేంజర్' ట్రైటర్ ఈవెంట్‌లో రామ్‌చరణ్ చెప్పారు. తను తెలిసి చెప్పాడో, తెలియక చెప్పాడో తెలీదు కానీ, 'చరణ్ మాటలు నిజమైతే సూపర్‌గా ఉంటుంది' అని ఫ్యాన్స్ దేవుళ్లను మొక్కేస్తున్నారు. అయితే చరణ్ మాటలను అంత లైట్ తీసుకోవలసిన పని లేదు. రాజమౌళి ప్లానింగ్ గురించి చరణ్‌కు బాగా తెలుసు. 'బాహుబలి', 'ఆర్.ఆర్.ఆర్' సినిమాల్లాగా మహేష్ సినిమా లేట్ కాకపోవొచ్చన్నది ఇన్ సైడ్ వర్గాల మాట. సినిమా థియేటర్లు ఈసారి రాజమౌళి ప్రీ ప్రొడక్షన్‌కి చాలా టైమ్ తీసుకున్నారు. ప్రొడక్షన్ మాత్రం చక చక పూర్తి చేయాలన్నది ఆయన ప్లాన్. నిజానికి లాక్ డౌన్ లేకపోతే 'ఆర్.ఆర్.ఆర్' కూడా చాలా త్వరగా పూర్తయ్యేది. కరోనా వల్ల ఆ సినిమా లేటయింది. 2026 చివర్లో మహేష్ ఎస్ఎస్ఎంబీ29 చిత్రాన్ని విడుదల చేయాలన్నది రాజమౌళి ప్లాన్. అయితే ఈ విషయాన్ని ఆయన బయటకు చెప్పడం లేదు. ఎందుకంటే ఓ రిలీజ్ డేట్ చెప్పడం, అది చేయి జారిపోవడం, మరో రిలీజ్ డేట్ ప్రకటించడం.. ఇలా కన్ఫ్యూజన్ సృష్టించడం జక్కన్నకు ఇష్టం లేదు. 'ఆర్.ఆర్.ఆర్'కు రిలీజ్ డేట్లు చాలా మారాయి. ఈ సారి అలా కాకుండా ఉండాలనుకుంటున్నారు జక్కన్న. అంతే కాదు వీలైనంత లో ప్రొఫైల్‌గా ఉండాలని భావిస్తున్నారు. అందుకే ఎక్కడా ఈ సినిమా గురించి మాట్లాడటం లేదు.రాజమౌళి ఏ సినిమా మొదలుపెట్టినా ప్రెస్ మీట్ పెట్టి కథేంటో చెప్పడం అలవాటు. ఈ సారీ అదీ లేదు. ఎందుకంటే ఇప్పటికే సినిమా ప్రారంభానికి కొబ్బరికాయ కొట్టేశారు. రెగ్యులర్ షూటింగ్ మొదలెట్టే పనుల్లో ఉన్నారు.

# 12 ఏళ్లకు థియోటర్లలోకి విశాల్ సినిమా



తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ విశాల్. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విశాల్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. విశాల్ నటించిన చిత్రాల్లో ఒకటి మదగజరాజ. యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రాన్ని సుందర్ సీ డైరెక్ట్ చేశాడు. అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. సంతానం, సోనూసూద్ కీలక పాత్రల్లో నటించారు. 2013 పొంగళ్ కానుకగా జనవరిలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా పలు కారణాలతో వాయిదా పడ్డది. 12 ఏండ్ల లాంగ్ గ్యాప్ తర్వాత థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయింది. జెమినీ ఫిల్మ్ సర్క్యూట్ తెరకెక్కించిన ఈ చిత్రం జనవరి 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. అజిత్‌కుమార్ నటించిన విదాముయార్చి సంక్రాంతి బరిలో నుంచి తప్పుకోవడంతో విశాల్ టీం ఈ నిర్ణయం తీసుకుందట. ఈ చిత్రానికి విజయ్ ఆంటోనీ సంగీతం అందించాడు. మరి దశాబ్దం తర్వాత థియేటర్లలోకి వస్తున్న ఈ సినిమాకు ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి.

# ఫుల్ స్టంటింగ్‌తో వస్తున్న బెల్లంకొండ శ్రీనివాస్

టాలీవుడ్ యాక్టర్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ యంగ్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి12. మిస్టిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. మహేశ్ చందు తెరకెక్కిస్తున్నారు. కాగా నేడు బెల్లంకొండ బర్త్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త పోస్టర్ ఒకటి షేర్ చేశారు. కొండపైన అటవీ ప్రాంతంలో గాలులు, మంటల మధ్య రైడ్ చేయడానికి సిద్ధంగా ఉన్న లుక్ ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తోంది. త్వరలోనే బిగ్ స్క్రీన్‌పై హై ఆక్టేన్ ఎక్స్‌పీరియన్స్‌ను ఫీల్ అయ్యేందుకు రెడీగా ఉండండి.. అంటూ రిలీజ్ చేసిన పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తోంది. ఈ మూవీలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.



# నర్సాపూర్ ఫారెస్ట్ లో

## ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

**మృతుల కుటుంబ సభ్యులను నర్సాపూర్ ఆస్పత్రిలో పరామర్శించిన**

**మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** మెదక్ హైదరాబాద్ హైవే ప్రధాన రహదారిపై నర్సాపూర్ ఫారెస్ట్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం ఈ రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతిచెందగా మృతులు దూది ఐశ్వర్య లక్ష్మి (రుస్తుంపేట్), పీఆర్ ఏఈ పాపగారి మనీషా, సూరారం ప్రాంతానికి చెందిన మరో విద్యార్థి, కౌడిపల్లికి చెందిన అనసూయ గా గుర్తించారు.నలుగురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు..బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, మండల అధ్యక్షులు మల్లేష్, రుస్తుంపేట మాజీ ఎంపీటీసీ అశోక్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలు

**జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** శుక్రవారం, సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యా, సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలను నిర్వహించారు.ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవంనిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు.అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, సంబంధిత ఇతర జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేను నేటి సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలి-సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి (ప్రశ్నన్యూస్)** సావిత్రిబాయి పూలే జీవితాన్ని నేటి సమాజం ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి పథంలో పయనించాలని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు.శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆయన కార్యాలయంలో వేడుకలు నిర్వహించి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశంలోని మొదటి మహిళ ఉపాధ్యాయుల్లో సావిత్రిబాయి పూలే ఒకరని, ఆమె గొప్ప సంఘ సంస్కర్త కవి అని అన్నారు ఆమె భారత దేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలిగా పరిగణించబడుతుందని గుర్తు చేశారు, అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కులమాతాబేధాలు లేకుండా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని ఆధునిక విద్య ద్వారా స్త్రీ విముక్తికి సాధ్యపడుతున్నదని సావిత్రిబాయి పూలే తన జీవితాంతం ప్రజల కోసమే బ్రతికారని కొనియాడారు కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మ, బాబురావు, నసీరుద్దీన్, కిరణ్ నాయుడు, గిరి నాయుడు, రాజేందర్, శ్రీధర్ చారి, పిడికిటి గోపాల్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నూతన సంవత్సర వేడుకలు



**నిజామాబాద్( ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నిజామాబాదులో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.వైద్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది అందరూ కలిసి సామూహికంగా డా.ప్రతిమా సూపరింటెండెంట్ డా ప్రతిమా రాజ్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. ముందుగా కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## ఆడబిడ్డలకు అక్షరాన్ని పరిచయం చేసిన

# మహనీయురాలు సావిత్రిబాయి పూలే,

**- మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయం- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**





**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** మహిళల సమానత్వం కోసం వారి అభ్యున్నతి కోసం ఉద్యమం చేసిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని టి.ఎన్.జి.ఓ. భవనంలో బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు నోముల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా సావిత్రిబాయి పూలే మహిళలకు విద్యను సులభతరం చేసేందుకు విశేషంగా కృషి చేశారని అన్నారు. విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. ఆమె "గో గేట్ ఎడ్యుకేషన్" కవిత ద్వారా అణగారిన వర్గాలకు విద్యాభ్యాసం గొప్పతనాన్ని వివరిస్తూ ప్రోత్సహించిందన్నారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ప్రస్థానం ప్రారంభించిన ఆ మహనీయురాలు తర్వాత కాలంలో 17 పాఠశాలలను ప్రారంభించి మహిళా విద్యను ప్రోత్సహించిందని పేర్కన్నారు. ఆమె సేవలను గుర్తించిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆమె జయంతి అయిన జనవరి 3వ తేదీని ప్రతి ఏట మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, డిడబ్ల్యూఓ హైమావతి, బిసి కార్యదర్శి సుజాత, బిసి సంక్షేమ సంఘం నాయకులు అంకం చంద్రకళ, బొద్దుల క్రిష్ణ, భీమరి శ్రీనివాస్, శంకర్ గౌడ్, మల్లేశం, రమేశ్, సిద్దు తో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, బొజ్జ పవన్, న్యాయవాది జీవన్ రావ్, కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర లింగం, ఆవారి శేకర్, రాగి అశోక్, గోదల సాయి, మేడి మదుసూదన్, టిఎన్జిఓ సంఘం బాధ్యులు దొంతి నరేందర్, షమి, హఫీజ్ మోల్సాబ్, శేఖర్, సుప్రబాత్ రావ్, అమెర్, మన్సూర్, మైసన్, శ్రీకాంత్, ఉమర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బిసి కమ్యూనిటీ హాల్ భవనం కు నిధులు మంజూరు చేస్తా.సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు బిసి సంక్షేమ సంఘం సభ్యులు బిసి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే భవన నిర్మాణం కు నిధులు మంజూరు చేస్తానని ఆయన ప్రకటించారు.

**బార్ అసోసియేషన్ భవనం కొరకు నిధులు మంజూరుకు విజ్ఞప్తి.**

మెదక్ విచ్చేసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు మెదక్ బార్ అసోసియేషన్ సభ్యులు మెదక్ కోర్ట్ కాంప్లెక్స్ లో అసంపూర్తిగా ఉన్న బార్ అసోసియేషన్ (న్యాయవాదుల భవనం) కొరకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి పత్రాని అందజేస్తున్న మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె. సుభాష్ చంద్ర గౌడ్ , న్యాయవాదులు జీవన్ రావ్, పిడి ఆనందం రావ్, భీమరి గణేష్ లు విజ్ఞప్తి పత్రాని అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నిధులను కేటాయిస్తానని హామినిచ్చారు.

టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ..మెదక్ పట్టణానికి విచ్చేసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శుక్రవారం టిపిటిఎఫ్ కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ తో పాటు డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు ఎమ్మెల్యేకు శాలువాతో సత్కరించారు.

# ఘనంగా సావిత్రి భా పూలే జయంతి



**కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్)** బాలానగర్ మండలం లోని చదువుల తల్లి సావిత్రి భా పూలే 194 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారంఅఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి అధ్యక్షురాలు జి. సుగుణ,ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి లు మాట్లాడుతూ సావిత్రి భా పూలే పుట్టిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే బడికే పోకుండా భర్త అయిన మహాత్మా జ్యోతి భా పూలే తన భార్య అయిన సావిత్రి భా పూలే కీ విద్య ను నేర్పిన మహాత్ముడు సావిత్రి భా పూలే చదువు నేర్చుకొని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులుగా కుల, మతాలు లేని శాస్త్రీయ సమాజం కోసం కృషి చేయడమే ఆ చదువుల తల్లికి నిజమైన నివాళి. తల్లులకు చదువు వస్తే తమ పిల్లలకు వారే చదువు చెబుతారు. మనకు సేవా రంగం అనగానే ఒక ఫ్లోరెన్స్ నైటింగేల్, ఒక మదర్ థెరిస్సా గుర్తుకు వస్తారు. వారి స్థాయిలో, వారి కంటే ముందుగానే సావిత్రి బాయి పూలే మహారాష్ట్రలో గొప్ప సామాజిక విప్లవానికి పునాది వేశారు. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే పేరు పొందారు. 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించింది. ఆమె తన తొమ్మిదవ ఏటనే పన్నెండేళ్ళ జ్యోతిరావు పూలేతో 1840లో వివాహం జరిగింది. నిరక్షరాస్యురాలైన ఆమె భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో వారి వద్దనే విద్యనభ్యసించి, విద్యావంతురాలు అయింది. ఉపాధ్యాయ శిక్షణపొంది, 1848 జనవరి 1న భర్త జ్యోతిబా పూలేతో కలిసి అణచివేతకు గురైన కులాల బాలికల కోసం పుణెలో సావిత్రిబాయి మొదటి పాఠశాలను ప్రారంభించింది. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపదహ్ లాంటి సమస్త హక్కులు నిరాకరించబడిన సమాజంలో ఆనాటి కట్టుబాట్లను, సాంప్రదాయాలను ఎదిరించి, విధి నిర్వహణ విషయంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొని నిలిచి, గెలిచారు. కేవలం నాలుగు సంవత్సరాల కాలంలోనే గ్రామీణ ప్రాంతాలలో 20 పాఠశాలలను ప్రారంభించి, ఉచిత విద్యనందించి, విద్యా ఉద్యమాన్ని ప్రారంభించిన ఆమె వయసు కేవలం 18 ఏళ్లు మాత్రమే. జీవిత కాలం మొత్తంలో 52 పాఠశాలను ప్రారంభించారు. అయితే ఈ క్రమంలో ఆమె ఆధిపత్య భావజాలం గల వారి నుండి అనేక దాడులు, అవమానాలను ఎదుర్కొన్నది.ఈ నేపథ్యంలో చివరికి 1849 లో భర్తతో కలిసి గృహ బహిష్కరణకు గురి కావలసి వచ్చింది. స్త్రీ, పురుషులు కులమతాలకు అతీతంగా విద్య నభ్యసించడం సహజమైన హక్కు అని, అందుకే అందరూ చదవాలి, అందరూ సమానంగా బతకాలి అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవమూర్తి సావిత్రి బాయి. నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ నిర్మాణమైన సమాజంలో సత్యాన్ని శోధించడానికి 1873లో తన భర్త జ్యోతి బాపూలేతో కలిసి సత్యశోధక్ సమాజ్‌ను ప్రారంభించింది. బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాల కోసం బలమైన ఉద్యమాన్ని నడిపారు. దాని మహిళా విభాగం సావిత్రి బాయి పూలే ఆధ్వర్యంలో నడిచేది. పురోహితులు లేకుండా వివాహాలు, ఇతర శుభకార్యాలను ఈ సంస్థ ద్వారా చేసేవారు. బాల్యంలోనే వైధవ్యాన్ని అనుభవిస్తున్న ఎంతో మంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు. గర్భవతులైన వారికి పురుళ్లు పోసి, వారి జీవితాలకు వెలుగు నిచ్చారు. ఆ విధంగా పురుడు పోసుకుని తన వద్దే వదిలేసిపోయిన ఓ బిడ్డను అక్కున చేర్చుకుని యశ్వంత్‌గా పేరు పెట్టి తమ ఆశయాలకు, ఆకాంక్షలకు తగ్గట్టుగా పెంచి పెద్ద చేశారు. డాక్టర్ గా సమాజానికి అందించారు. వితంతువులకు శిరోమండనం చేయడాన్ని తీవ్రంగా ఖండించడమే కాక, క్షురకులను చైతన్యపరిచి వితంతువులకు శిరోముండనం చేయబోమని వారి చేత 1860లో సమ్మె కూడా చేయించారు. చదువుల తల్లి సావిత్రి భా పూలే కీ నిజమైన నివాళులు అర్పించడం అంటే ఆమె ఆశయం కోసం కృషి చెయ్యడమే అని మాట్లాడారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు బి. భారతి, ధనలక్ష్మి, అనిత, రేహిమ, ప్రియ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ గ్రామంలో ఘనంగా

# సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు

**- నృత్యాలతో ఆకట్టుకున్న విద్యార్థినిలు ఉపాధ్యాయులను సన్మానించిన మాజీ సర్పంచ్ గోదావరి**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతిని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు మరియు విద్యార్థినిలు ఆటపాటలతో నృత్యాలతో గ్రామ ప్రజలను మరియు ఉపాధ్యాయులను ఆకట్టుకునేలా చేశారు ఈ సందర్భంగా కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ గోదావరి మరియు కొల్చారం మండల విద్యాధికారి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళల విద్యాభివృద్ధి కోసం విశేష కృషి చేశారన్నారు. అందుకోసం ఆమె భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1948 జనవరి 1న పూణేలో మొట్టమొదటిసారిగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థ, పితృస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా శూద్రుల మహిళల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఆమె పేరుగాంచారన్నారు. పీడిత ప్రజల కోసం ముఖ్యంగా స్త్రీల అభివృద్ధి కోసం తొలితరం మహిళా



ఉద్యమకారునిగా, రచయిత్రిగా గుర్తింపు పొందారన్నారు. బడుగు, బలహీన వర్గాలు చదువుకుంటే నాలుకలు కొయ్యాలి – చెవుల్లో సీసం పోయాలి అనే బ్రహ్మణుల ఆగడాలను మట్టి కరిపించిన మాతృమూర్తి సావిత్రి బాయి పూలే అని అన్నారు. కేవలం బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య వర్ణాలకు మాత్రమే ఆనాడు చదువుకునే అవకాశం ఉందన్నారు. బడుగు బలహీన వర్గాల పిల్లలకు చదువుకునే అవకాశం లేకపోవడంతో అందరూ చదవాలి – అందరూ అసమానతలు లేకుండా బతకాలని ఆకాంక్షించారు. భర్త ఇచ్చిన స్ఫూర్తితో బ్రాహ్మణులు ఆగడాలను అరికట్టిన స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. బ్రాహ్మణ అధిపత్య శక్తులు కక్షగట్టి శూద్రులు అందులో మహిళలు చదవడం అపచారం అంటూ ఆమె పాఠశాలకు వెళ్ళుదారిలో అనేక ఆటంకాలు సృష్టించిన వెనకడుగు వేయలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి దినోత్సవాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా, రాష్ట్ర పండుగగా గుర్తించడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులను, హత్యలను కూడా ప్రభుత్వం గుర్తించి అరికట్టాలన్నారు. మహిళల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మయ్య, యాదగిరి, యశోద, కమల, మాధవి, సుధారాణి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్లను కేసులతో ఇబ్బంది పెట్టడం ఎంతవరకు న్యాయం.?

## తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం

- వాస్తవాలతో రిపోర్టర్లను ఎదుర్కొనలేఖనే అక్రమంగా ఎక్స్టార్షన్, డిఫర్మేషన్ కేసులు
- రిపోర్టర్లు అవినీతి అక్రమాలను వెలికి తీయకుంటే రాజ్యమేలేది అవినీతి అక్రమాలే
- వసూళ్లకు పాల్పడడం పోలీస్ చట్టంలో నేరమైతే అక్రమ నిర్మాణాలు చేయడం మున్సిపల్ చట్టంలో నేరం కాదా.?
- మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘిస్తు అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై కేసులు పెట్టకూడదా.?



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను, ప్రజల సమస్యలను రాసే చాలామంది జర్నలిస్టులు కనుమరుగైపోయారు ఎందుకంటే వాళ్లను నిజాయితీగా ఎదుర్కొనలేక అక్రమ కేసులు, పరువు నష్టం కేసులంటూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న సంగతి ప్రతి ఒక్కరికి తెలిసిందే. భూ కబ్జాలపై, అక్రమ నిర్మాణాలపై కథనాలు రాస్తున్న రిపోర్టర్ల పై పోలీస్ స్టేషన్ లో అక్రమ నిర్మాణదారులు, కబ్జాదారులు ఫిర్యాదు చేయడం హాస్యస్పదంగా మారుతుంది. అయితే కొంతమంది పోలీసులు దీనిపై విచారణ చేస్తున్నాం అంటారు మరి కొంతమంది పోలీసులు ఏకంగా ప్రాథమిక విచారణ చేయకుండానే ఆగమేఘాల మీద కేసులు నమోదు చేయిస్తారు అంతా శ్రద్ధ ఏమిటో.? రాజకీయ నాయకుల వత్తిడితోనేనా.? రిపోర్టర్ల పై కేసులు పెట్టడానికి వచ్చిన పెద్ద మనుషులు అక్రమం చేసి వచ్చారా.? సక్రమంగా ఉండి వచ్చారా.? అన్నదానిపై కూడా విచారణ చేస్తే బాగుంటదేమో.? ఎందుకు చేయడం లేదు. అలా చేస్తే రిపోర్టర్ల పై ఒక్క కేసు కూడా పెట్టలేమన్నది వాస్తవం కాదా.? అవినీతి అక్రమాలను తెలుగులోకి తెస్తున్న రిపోర్టర్ల పై ఇలా వసూళ్ల పేరుతో కేసులు నమోదు చేస్తే ఇక ముందు ముందు వాస్తవాలు రాసే జర్నలిస్టులు పూర్తిగా కనుమరుగైపోతారు ఇందులో నో డౌట్ అప్పుడు అవినీతి అక్రమాలే రాజ్యమేలుతాయి. అప్పుడు చట్టాలు ఉండి కూడా ఎవరికి ఉపయోగం అక్రమార్కులకే కదా. రిపోర్టర్ల పైన ఫిర్యాదు చేసిన ఫిర్యాదుదారులు కబ్జాలు, అక్రమ నిర్మాణాలు చేయడం కూడా మున్సిపల్ చట్టం ఉల్లంఘనే కదా మరి వాళ్లు అనుమతి తీసుకున్న దానికంటే అక్రమ అంతస్తులు వేయడం, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయడం అంటే చట్టాన్ని ఉల్లంఘించడమే దానితోపాటు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టడం కాదా.? అది తప్పు కాదా.? అది రాస్తున్న రిపోర్టర్ల ది తప్పు.? అక్రమ నిర్మాణాల వల్ల డ్రైనేజీ, తాగునీరు, బోరు నీరు, రోడ్డు, పార్కింగ్, భూగర్భ జలాల సమస్యతో పాటు అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి అది తప్పు కాదా.? ఇష్టారాజ్యాంగ అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై మున్సిపల్ అధికారులు కేసులు పెట్టాలి కదా మరి ఎందుకు పెట్టడం లేదు.? మున్సిపల్ అధికారుల హస్తం లేకుండానే అక్రమ అంతస్తులు నిర్మించడం సాధ్యమా.? పోలీసు అధికారులకు మున్సిపల్ చట్టానికి వ్యతిరేకంగా అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై ప్రభుత్వ చట్టాలను ఉల్లంఘించారన్న దానిపై కేసు పెట్టే అధికారం లేదా.? రిపోర్టర్ల పై కేసులు పెట్టి అవినీతి, అక్రమాలను కబ్జాలను చేసే వాళ్ళని ప్రోత్సహిస్తున్నారా.? మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘిస్తూ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న సిబ్బంది అధికారులపై కూడా కేసులు పెట్టాలి కదా.? వాళ్లకు లంచాలు ఇచ్చి అక్రమ నిర్మాణం చేసుకుంటే తప్పులేదు కానీ ఒక రిపోర్టర్ దానిపై రాస్తే అక్రమ నిర్మాణాలకు అండగా ఉన్న ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు తమ అధికార బలంతో రిపోర్టర్ల పై అక్రమ కేసులు పెట్టాలని పోలీసు అధికారులపై వత్తిడి తేవడం ఎంతవరకు సమంజసం. మరి ప్రభుత్వ చట్టాలను ఉల్లంఘించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అక్రమ నిర్మాణదారులపై సామాన్య ప్రజలు, రిపోర్టర్లు ఫిర్యాదు చేస్తే పోలీసులు కేసులు పెడతారా.? వాస్తవానికి పెట్టాలి కదా మరి ఎందుకు పెట్టడం లేదు.? అక్రమ నిర్మాణాలను, ప్రభుత్వ స్థలాల కబ్జాలను వెలుగులోకి తెచ్చి ప్రశ్నించిన రిపోర్టర్ల పై వసూళ్లకు పాల్పడుతున్నారు అంటూ కేసులు పెట్టడం ఒక సరదాగా మారిపోయింది. అక్రమాలు చేసిన వాళ్లే అక్రమంగా డబ్బు అడుగుతున్నాడు అంటూ కేసులు పెట్టడం విచిత్రమే కదా.. చేసిందే అక్రమం పైగా ప్రశ్నించిన వారిపై కేసులతో ఇబ్బంది పెట్టడం దానికి అధికారులు సహకరించడం ఎందుకు అర్థం కాని పరిస్థితి. అక్రమ నిర్మాణాలను జర్నలిస్టులు ఫోటో తీస్తే మా ఇంటి ఫోటో ఎందుకు తీసావు.. ఎవరిని అడిగి తీసావు.. అంటూ అక్రమ నిర్మాణదారులు రిపోర్టర్లతో గొడవ పెట్టుకుంటారు మరి ఎవరిని అడిగి చట్టాన్ని ఉల్లంగించి అక్రమ నిర్మాణం చేయమన్నారని రిపోర్టర్ అడిగితే సమాధానం ఉండదు. అక్రమ నిర్మాణాల వద్దకు వెళ్లి ఫోటోలు తీయడం కూడా జర్నలిస్టులకు శాపంగా మారింది. ఫోటోలు తీయడం నేరమైతే మరి అవినీతి అక్రమాలు ఎలా వెలుగులోకి వస్తాయో.? ముఖ్యమంత్రి, డిజిపి తెలపాలి. వాస్తవాలను రాసే చాలామంది జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడం, పెద్ద నేరస్తుల వలే కావాలని ఉదయం నుంచి రాత్రి వరకు స్టేషన్లో పెట్టడం ఎందుకోసం. ఎందుకంటే వాళ్లను ఎదుర్కొనలేక ఇలా అక్రమ వసూళ్లకు అంటూ లేదా పరువు నష్టం దావా అంటూ భయభ్రాంతులకు గురిచేసి రిపోర్టర్లను రాయకుండా చేయడం అక్రమార్కులకు అలవాటుగా మారిపోయింది. దానికి తోడు పోలీసు అధికారులు కూడా వాళ్లకు సపోర్ట్ చేయడంతో ఇక రిపోర్టర్ల పై ఫిర్యాదు చేయడం, కేసులు పెట్టడం అందరికీ ఒక సరదాగా అలవాటైపోయింది. ఒకవేళ రిపోర్టర్లు అవినీతి అక్రమాలను వాస్తవాలను బయటికి తీయకుంటే ప్రపంచంలో రాజ్యమేలేది అవినీతి అక్రమాలే కదా మరి పోలీసు అధికారులు రిపోర్టర్లకు ఎందుకు సహకరించరు దీనితో నీతి న్యాయం కనుమరుగు కాక తప్పదు. సో జర్నలిస్టులను కాపాడుకునే బాధ్యత మన జర్నలిస్టులపైనే ఉంది కాబట్టి ఎక్కడ జర్నలిస్టులపై కేసులు పెట్టిన ముక్కుమ్మడిగా అందరూ ఖండించడంతోపాటు ఆయా పోలీస్ స్టేషన్లకు వెళ్లి పూర్తిస్థాయి విచారణ చేసి జర్నలిస్టుకు అన్యాయం జరిగిందని అనిపిస్తే అక్కడే ఉండి రిపోర్టర్ కు న్యాయం జరిగే వరకు పోరాడాలని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం సభ్యులు కోరుతున్నారు.

# లాలాగూడ లో 5 అంతస్తుల అక్రమ నిర్మాణం

- బీఆర్ఎస్ పార్టీ నేతల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు
- పది అడుగుడు కూడా లేని చిన్న గల్లీలో అంత పెద్ద నిర్మాణమా.?
- చైన్ మెన్ ఆంజనేయులు ఇదేందయ్యా మీ అవినీతి అక్రమాలు
- నోటీసులు ఇవ్వరు, కూల్చివేతలు చేయరు, అంతా మామూలే మాయే నా
- అక్రమ నిర్మాణాల వసూళ్లకు ఎమ్మెల్యే పేరు వాడుకుంటున్న బీఆర్ఎస్ నేతలు

**అడ్డగుట్ట (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతుంది. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి టౌన్ ప్లానింగ్ అధికారులు మీనా వేషాలు వేయడంపై స్థానికులు మండిపడుతున్నారు. పోలీసులు సహకరించడం లేదని ప్రొటెక్షన్ ఇవ్వడం లేదంటూ అక్రమ నిర్మాణాలను కూల్చివేతలు చేయకుండా అధికారులు కాపాడుతున్నారు. అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని నార్త్ లాలాగూడలో పక్కింటి నెంబర్ 12-1-1115/1/%ూ%/1 లో ఎలాంటి అనుమతులు లేకుండా 5 అంతస్తుల అక్రమ నిర్మాణం చేశారని ఇక్కడ చైన్ మెన్ గా విధులు నిర్వహించిన ఆంజనేయులు ఈ అక్రమ నిర్మాణాలకు పూర్తి సహకారం అందించడంతోపాటు ఇక్కడ నిర్మాణం జరుగుతుందన్న విషయం టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్, ఏసీపీ దృష్టికి తీసుకు రాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికులు ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా పట్టించుకోకపోవడం వెనక లంచాలే కారణమని ఎన్ని ఫిర్యాదులు చేసిన లాలాగూడ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు మామూళ్లు తీసుకొని మౌనం వహిస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### 5 అంతస్తులు వదిలేశారు, రేకుల రూముకు నోటీసులు ఇచ్చారు

సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారుల, సిబ్బంది అవినీతి లీలలు అన్ని ఇన్ని కావు 5వంతస్తుల అక్రమ నిర్మాణానికి నోటీసులు జారీ చేయలేదంటే ఎంత భారీ స్థాయిలో లంచాలు తీసుకున్నారో అర్థం చేసుకోవాలని స్థానికులు మండిపడుతున్నారు.

అదే లాలాగూడ ప్రాంతంలో రాజకీయ నాయకుల పేరు చెప్పి 10/10 గజాల రేకుల రూముకు నోటీసులు జారీ చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని ఎవరో స్థానికులు ఫిర్యాదు చేశారని పేదవారిని ఇంతలా ఇబ్బంది పెట్టడం ఈ అవినీతి అధికారులకు తెలియాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





### అవినీతి లీలలు లాలాగూడ లో గులాబీ నేతల

లాలాగూడ ప్రాంతంలో కొంతమంది గులాబీ పార్టీ నాయకులు (రాజకీయ నాయకులు కాదు వీళ్ళు వసూల్ నాయకులు కానీ అధికారంలో ఉన్న పార్టీని అడ్డం పెట్టుకుంటారు. ఒక్క సమస్య తీర్చారు వీళ్ళ పని కేవలం వసూల్ దందా నే) స్థానిక ఎమ్మెల్యే పద్మారావు పేరు చెప్పుకొని అక్రమ నిర్మాణాలు చేయించడం పరిపాటిగా మారింది. లాలాపేట్, లాలాగూడ లో బీఆర్ఎస్ పార్టీ నేతలం అంటూ స్థానిక ఎమ్మెల్యే పేరు చెప్పుకొని టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బందితో చేతులు కలిపి వసూళ్ల దందా చేసే నాయకులు ఎక్కువైనారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ కొంతమంది పార్టీ నాయకులు చిన్నపాటి నిర్మాణం జరిగితే అందులో ఒకతనిచే ఫిర్యాదు చేయించి మరి ఇతర వారు సెటిల్మెంట్ చేస్తామని లక్షల్లో డిమాండ్ చేసి టౌన్ ప్లానింగ్ సిబ్బందిని అధికారులను అడ్డం పెట్టుకొని అక్రమ నిర్మాణదారునికి చుక్కలు చూపించి ఏదో ఒక సెటిల్మెంట్ చేసి వచ్చిన డబ్బులను ఇక్కడ ఉన్న నలుగురు ఐదుగురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు సెటిల్మెంట్ చేసిన డబ్బును టౌన్ ప్లానింగ్ సిబ్బంది, అధికారులకు పంచడం జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఇక ఒక పెద్ద అక్రమ నిర్మాణం చూసుకొని దానికి ఒక రేటు మాట్లాడుకుని అటు అధికారులను, మీడియా ను రాయకుండా చూసుకుంటామని మా చిన్నమ్మ కొడుకు, మా పెద్దమ్మ కొడుకు, మా అన్న, మా తమ్ముడు, మా బావ అంటూ స్థానిక ప్రజాప్రతినిధుల పేరు చెప్పి లక్షలలో వసూలు చేయడం వీళ్లకు అలవాటుగా మారింది. చాలామంది రాజకీయ నాయకులు ఎలాంటి ఉద్యోగం చేయకుండానే ఇలాంటి అక్రమ దందాలు చేసి లక్షలు సంపాదించడం జరుగుతుందని కాయ కష్టం చేసిన వాళ్లకంటే ఇలా నలుగురిని మోసం చేసి పైకి రావడం దానికి రాజకీయ నాయకుడిని అంటూ చెప్పుకోవడం పరిపాటిగా మారింది. దీనిపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి సికింద్రాబాద్ నియోజకవర్గంలో వసూల్ రాజాలుగా మారిన బీఆర్ఎస్ పార్టీ నాయకుల అక్రమాలకు చెక్ పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# కుంభమేళాకు ప్రత్యేక వెబ్‌పేజీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాకు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. కుంభమేళా నేపథ్యంలో ప్రత్యేక వెబ్‌పేజీని రూపొందించినట్లు తెలిపింది.

# సామాన్యులను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

**అధికారికంగా సావిత్రిబాయి పూలే జయంతి : మంత్రి సీతక్క**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** దేశంలో మొదటి సారి సావిత్రీ బాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని చెప్పారు. స్త్రీలకు చదువు అవసరం లేదనే మూఢనమ్మకాల నుంచి ఇప్పుడిప్పుడే బయటపడ్డామని తెలిపారు. మహిళలు ఇంటికే పరిమితం కాదని సావిత్రీ బాయి పూలే నిరూపించారని వెల్లడించారు. చదువు గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి సావిత్రీ బాయి పూలే అన్నారు. ఆదివాసీ బిడ్డ రాష్ట్రపతిగా ఉన్నారని తెలిపారు. భార్యాభర్తలు రోజంతా పనిచేసినా.. సాయంత్రం భార్య మాత్రమే ఇంట్లో పని ఎందుకు చేయాలని ప్రశ్నించారు. భార్యాభర్తలు ఇద్దరూ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు లోన్‌బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. 17 రకాల వ్యాపారాలతో మహిళలకు ఉపాధి కల్పిస్తున్నామని వెల్లడించారు. నాణ్యత, మంచి రుచితో ఆరోగ్యకరమైన చేపల వంటకాలు తయారుచేయాలని సూచించారు. ఫిష్‌ఫుడ్‌కు మంచి బ్రాండ్ క్రియేట్ కావాలని, 100 శాతం సక్సెస్ రేట్ ఉండాలన్నారు. అమ్మ చేతి వంటకు మారుపేరుగా ఇందిరా మహిళా క్యాంటీన్లు ఉండాలని తెలిపారు. సంచార చేపల విక్రయ వాహనాల్లో వ్యాపారాలు విజయవంతం కావాలన్నారు. మండల కేంద్రం వరకు ఈ వ్యాపారం వెళ్లాలని ఆకాంక్షించారు. అంతకుముందు సావిత్రీబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్వహిస్తున్నందుకుగాను సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి సీతక్క ట్వీట్ చేశారు. ఇది మహిళలందరికి గర్వకారణమని చెప్పారు. సావిత్రీబాయిని స్ఫూర్తిగా తీసుకుని మహిళలందరినీ సాధికారత దిశగా నడిపించేందుకు ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# భట్టి పర్యటనలో జగ్గారెడ్డి డుమ్మా

**- గ్రూపు విభేదాలు రాజుకుంటున్నాయని సర్వత్రా చర్చలు**





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** సంగారెడ్డిలో జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా ఐఐటీ ఐదరాబాద్‌లో జరిగిన ఓ అధికారిక కార్యక్రమానికి భట్టి హాజరయ్యారు. అయితే సంగారెడ్డి జిల్లాలో ఏ అధికారిక కార్యక్రమం జరిగినా ముందుండే కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సదరు మీటింగ్‌కు డుమ్మా కొట్టడంపై సర్వత్రా చర్చనీయాంశమైంది. జగ్గారెడ్డి మీటింగ్‌కు హాజరు కాకపోవడంపై ఆ పార్టీ వర్గాల్లో విస్తృతమైన చర్చ జరుగుతున్నది. హైదరాబాద్ ఐఐటీలో ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకున్న కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి హాజరయ్యారు. అయితే ఈ ప్రోగ్రామ్‌కు జగ్గారెడ్డి మాత్రం అటెండ్ కాలేదు. దీంతో ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ఇదే హాట్ టాఫిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలు ముమ్మరమయ్యాయని, సీఎం పదవి కోసం భట్టితో పాటు మరికొందరు సీనియర్ నాయకులు అంతర్గతంగా కొద్ది రోజుల నుంచి పావులు కదుపుతున్నారని కాంగ్రెస్ నేతలే బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి వర్గానికి చెందిన జగ్గారెడ్డి అందుకే సదరు కార్యక్రమానికి హాజరు కాలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. తనకు రెండో పవర్ సెంటర్‌గా ఎవరు ఉండొద్దనే కోణంలో సీఎం రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే జగ్గారెడ్డిని అటెండ్ కాకుండా అడ్డుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మునుముందు రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయోనని ఆ పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588